




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 31 | ది. 1-5-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 31 | Date : 1-5-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు
- టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ
- రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు
- ఉద్యోగాల కల్పనపై సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం
- పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాఠ్యాంశాలు తెస్తున్నామన్న మంత్రి లోకేష్



**అమరావతి, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని సీఎం సూచనలు చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు రావాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూనివర్సిటీని సీఎం అభినందించారు. ఏపీలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండేలా చూడాలని సూచనలు చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాంశాలు ఉండాలని సూచించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియేషన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు.

**త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్..** విద్యార్థులకు అన్ని పోషకాలూ అందేలా మధ్యాహ్న భోజన మెనూను రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థుల మానసిక, భౌతిక ఎదుగుదలకు అనుగుణంగా ఆహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా తల్లితండ్రులు కూడా విద్యార్థుల హాజరు, వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా అత్యుత్తమ టీచర్లతో వీడియో మాధ్యమంలో పాఠాలు చెప్పిస్తే బోధనలో నాణ్యత పెరుగుతుందని సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సాంకేతికతతో కూడిన ఉత్తమ విద్యను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పీ4 లాంటి కార్యక్రమాలను అనుసంధానం చేసుకుని మౌలిక సదుపాయలను మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు కొత్త ఆలోచనలు వచ్చేలా విద్యార్థులతో ఓ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించాలని స్పష్టం చేశారు. దానికి స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ గా పేరు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఆటిజం సహా దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా శ్రద్ధ తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్రీడలతో పాటు మానసికోల్లాసానికి కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ను పెంచాలని అన్నారు. ఇంటర్ లో విద్యార్థులకు వివిధ కాంబినేషన్లలో కోర్సులు అందుబాటులో ఉండేలా చూడాలని దీనిపై అధ్యాపకులకు కూడా రీఓరియంటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో టెక్నాలజీ కాంపీటెన్సీ పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమం ద్వారా పరిశుభ్రతా అంశాలపై విద్యార్థుల్లో ఎలాంటి మార్పులు వచ్చాయన్నది అధ్యయనం చేయాలన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**నైపుణ్యాలపై ర్యాండమ్ స్కిల్ ఆడిట్..** రాష్ట్రంలోని యువత ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఏమేరకు నైపుణ్యాలు కలిగి ఉన్నారో ర్యాండమ్ స్కిల్ ఆడిట్ నిర్వహించాలని సీఎం సూచనలు చేశారు. ఈ విషయంలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ నైపుణ్యాలు మన యువతకు అందేలా చేయాలని.. దీని కోసం ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు స్కిల్ గ్యాప్ అడ్వైజర్లను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు మెరుగవటంతో పాటు ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. పీఎం సేతు ప్రాజెక్టు ద్వారా ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్ లో అభివృద్ధి చేయాలని సూచించారు. పాలిటెక్నిక్ లు ఇంజనీరింగ్ కళాశాలల ద్వారా ఎనర్జీ, లాజిస్టిక్స్, క్వాంటం, ఏఐ లాంటి రంగాల్లో నైపుణ్యాలు పెరగాలని స్పష్టం చేశారు. దీంతో పాటు జిల్లాల వారీగా స్కిల్ మ్యాప్ తయారు చేయటం ద్వారా ఏ ప్రాంతంలో ఎంతమంది నిపుణుల లభ్యత ఉందనేది తెలియచేసే అవకాశముందన్నారు. గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకూ 7 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధితో పాటు ఎంఎస్ఎంఈల ద్వారా కూడా ఉపాధి వచ్చిందన్నారు.

# జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, TGBCWRIES కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మే 7, 8 తేదీల్లో సీఆర్డీఏ వేదికగా జిల్లా కలెక్టర్ల సమావేశం..!

**అమరావతి, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం మే 7, 8 తేదీలలో 7వ విడత(4.7) కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు సిద్ధం అయింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 28 జిల్లాల కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించే క్రమంలో జీఏడీ నుంచి కలెక్టర్లకు సమాచారం అందింది. ఈసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో కాకుండా సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అక్కడి భవనంలోని కాన్ఫరెన్స్ హాల్ పెద్దగా ఉండడంతో పాటు ఆధునాతన టెక్నాలజీతో, హంగులతో సిద్ధం చేశారు.

# అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం స్వర్ణలత

- వృత్తి పట్ల నిబద్ధత, సేవా దృక్పథం... అదే ఆమె ఆయుధం
- కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించే తత్వం
- అదనపు సంచాలకులు స్వర్ణలత కు ఆత్మీయ వీడ్కోలు
- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. విశ్వనాథన్







**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** బాధ్యతల నిర్వహణలో మాత్రమే కాకుండా, అచంచల నిబద్ధతకు, ఉన్నతమైన వృత్తి నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తూ, శాఖ ప్రతిష్టను మరింతగా పెంపొందించడంలో పదవీ విరమణ పొందుతున్న అధికారులు కీలక పాత్ర పోషించారని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండవ అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు ఎల్. స్వర్ణలత, ఉపసంచాలకులు బి. పూర్ణచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ వి. హరిబాబు ల ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ మాట్లాడుతూ... సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. తమ సుదీర్ఘ సేవాకాలంలో ప్రతి దశలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన సమయస్ఫూర్తి, ఓర్పు ప్రశంసనీయం అన్నారు. తోటి ఉద్యోగులు, జూనియర్ అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ, ఆదర్శకులుగా నిలిచారన్నారు. శాఖ కార్యక్రమాల విజయవంతానికి రాత్రింబవళ్లు కృషి చేస్తూ వారు చూపిన అంకితభావం మరువలేనిదన్నారు. పదవీ విరమణ అనేది బాధ్యతల ముగింపు మాత్రమే కాదని వ్యక్తిగత అభిరు చులకు, విశ్రాంతికి దొరికే కొత్త ఆరంభం అని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వారి అనుభవం, వారు నెలకొల్పిన విలువలు శాఖలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయని తెలిపారు.. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సంచాలకులు ఆకాంక్షించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలంపాటు సేవలు అందించిన అదనపు సంచాలకులు తమ పదవీ విరమణ సంతోషం, సుఖశాంతులతో ఉండాలని కే. విశ్వనాథన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అదనపు సంచాలకులుగా పదవీ విరమణ చేస్తున్న ఎల్ స్వర్ణలత మాట్లాడుతూ 1992 నుండి ఇప్పటి వరకు సుదీర్ఘ కాలం సమాచార శాఖలో సేవలందించారని పేర్కొన్నారు. తనకు కుటుంబం తర్వాత సమాచార శాఖే అంతటి ప్రాముఖ్యమని, ఈ శాఖలోని వారందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేశారని ఆమె భావోద్వేగంతో తెలిపారు. వృత్తిలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పనిని ఇష్టపడి ఆస్వాదిస్తూ (Enjoyment in the work) చేశానని చెప్పారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (Regional Joint Director) కార్యాలయంలో పనిచేస్తూ జోన్ 1, 2 మరియు 3 పరిధిలోని అన్ని జిల్లాల వారితో సాన్నిహిత్యం కలిగి ఉన్నానని, జోన్ 4 లో విద్యాభ్యాసం జరిగిందని గుర్తుచేసుకున్నారు. తనకు సహకరించిన ఉన్నతాధికారులు, ఇతర మిత్రులు, సహోద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్డీ డాక్టర్. ఎన్. ప్రకాశరావు, మాట్లాడుతూ.. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన ఓర్పు, సమయస్ఫూర్తి అభినందనీయమన్నారు. పదవీ విరమణ సందర్భంగా ఎల్. స్వర్ణలత, బి. పూర్ణచంద్రరావు, వి. హరిబాబు లు చేసిన సేవలను కొనియాడుతూ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, కస్తూరి బాయి తేళ్ల, ఐ. సూర్యచంద్రరావు, ఛీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, ఆర్ఐఈ లు కృష్ణా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. తిమ్మప్ప, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, పి. రాజశేఖర్, తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# దేశానికే ఆదర్శంగా తెలంగాణలో అక్రిడిటేషన్ల జారీ

- అక్రిడిటేషన్ల సంఖ్య తేలితే జర్నలిస్ట్‌లకు మరిన్ని సౌకర్యాల కల్పన
- గతం కంటే ఇప్పుడు రెట్టింపు సంఖ్యలో అక్రిడిటేషన్ల మంజూరు
- మే10లోగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ అక్రిడిటేషన్లు
- మే1 అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ల పంపిణీకి కలెక్టర్లకు ఆదేశం
- మే 15వరకు అందరికీ బస్సు పాస్‌ల పొడిగింపు
- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు పాత్రికేయులకు ఆరోగ్యంతోపాటు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. గురువారం నాడు సమాచార శాఖ ఆధ్వర్యాన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంత్రిగారు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులను ఇంతవరకు పొడిగించామని, దేశంలో, ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇక్కడ అనుసరించాలన్న ఆలోచన మేరకు పరిశీలన సాగిందని అందువల్లే ఈ కార్డుల జారీలో ఆలస్యం చోటుచేసుకుందన్నారు. గత ప్రభుత్వం 32,500 మందికి అక్రిడిటేషన్లు ఇచ్చే అవకాశం ఉన్నా 23,352 కే పరిమితం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు సుమారు 46 వేల మందికి పైగా అక్రిడిటేషన్లు ఇచ్చేలా మార్పులు చేసిందని తెలిపారు. ఇప్పటికే సుమారు 2800 వరకు కార్డులను ఆమోదించడం జరిగిందని వివరించారు. జర్నలిస్టుల సూచనల మేరకు జీవోలలో మార్పులు చేర్పులు చేశామని, అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరులో వెనకడుగు ప్రసక్తే లేదని అన్నారు. మే 1వ తేదీన అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలంటూ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ ప్రక్రియలో మే 10 వతేదీని ఒక కటాఫ్ డేట్‌గా పెట్టుకొని దరఖాస్తులు చేసుకోవాలని, ఆ తేదీలోగా వచ్చే దరఖాస్తులను ఆమోదించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్లు సంఖ్య తేలితే జర్నలిస్టులకు ఆరోగ్యం ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకోవచ్చునని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ దిశగా పలు సూచనలు చేశారని వెల్లడించారు. అంతేగాక జర్నలిస్టులు వివిధ సంస్థలలో ఉద్యోగాలు మారినప్పటికీ అక్రిడిటేషన్ల మంజూరు ఓ నిరంతర ప్రక్రియగా సాగుతుందని ఈ విషయంలో ఎటువంటి సందేహాలు వద్దని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని త్వరలో పాత్రికేయ సంఘాలతో భేటీ అవుతామని తెలిపారు. ఏప్రిల్ 30తో కొంతమంది జర్నలిస్టుల బస్సుపాస్‌ల గడువు ముగుస్తున్నందున మరో 15 రోజుల పాటు పొడిగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



**విశాఖపట్నం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని హెచ్చరిక భానుడి భగభగలతో అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రస్తుతం దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ద్రోణి విస్తరించి ఉన్నట్టు వెల్లడించింది.

# టెన్త్ మండల టాపర్లకు అభినందనలు



**పోడూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలో టెన్త్ క్లాస్ పబ్లిక్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను మండల విద్యాశాఖాధికారులు జీ. విజయకుమార్, జీ.వి. సూర్యనారాయణలు తెలిపారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఐ.రక్షిత నాగ వైష్ణవి 589/600 (కొమ్ము చిక్కాల హైస్కూల్) మండల ప్రధమ స్థానం ,ద్వితీయ స్థానం సి. హెచ్.అభిలాష్ 580/600 (పోడూరు బి సి వెల్ఫేర్ గురుకుల పాఠశాల)ద్వితీయ స్థానం, షేక్ ఆస్మా( కొమ్ము చిక్కాల హైస్కూల్)తృతీయ స్థానం 574 /600 పొందారని అన్నారు. యం. ఇ. ఓ లు మండల టాపర్లను గురువారం పోడూరు యం ఆర్ సి నందు అభినందించారు.

# పది ఫలితాల్లో కాకినాడ జిల్లాకు 14వ స్థానం



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, మార్చి 2026 ఫలితాల్లో జిల్లా 14వ స్థానంలో నిలిచి 86.08శాతం సాధించిందని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి.రమేష్ వెల్లడించారు. అమరావతి నుండి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదవ తరగతి ఫలితాలు విడుదల చేశారు. జిల్లా నుండి 13932 మంది బాలురు,14357 మంది బాలికలు మొత్తం 28289 మంది హాజరవగా,11738 మంది బాలురు, 12609 మంది బాలికలు మొత్తం 24347 మంది ఉత్తీర్ణులయ్యారని, ఇందు బాలుర ఉత్తీర్ణతా శాతము 84.26% బాలికల ఉత్తీర్ణతా శాతం 87.84% ఉండగా మొత్తం జిల్లా ఉత్తీర్ణతా శాతం 86.08% గా ఉన్నదని అన్నారు.ప్రధమ ద్వితీయ,తృతీయ ఫలితాల్లో జిల్లా 7వ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత పొందినవారు 20034 మంది విద్యార్థులు,ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందినవారు 3091 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందినవారు 1222 మంది విద్యార్థులు అని డీఈవో పి.రమేష్ తెలిపారు.గత ఏడాది82.34 శాతంతో 16వ స్థానం సాధించగా ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయని అన్నారు. పరీక్ష తప్పిన విద్యార్థులు నిరుత్సాహం చెంది ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని మే నెల 25 నుండి జూన్ 4వరకూ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.సప్లిమెంటరీ పరీక్ష ఫీజు మే1నుండి మే 9వ తేదీ లోపుగా చెల్లించాలని, లేటు ఫీజు రూ.50లతో మే10నుండి మే 25వరకు గడువు ఉందన్నారు.రీకౌంటింగ్ ఒక్కో సబ్జక్టుకు రూ.500రీ వేరిఫికేషన్ కు ఒక్కో సబ్జక్టుకు రూ.1000లు చెల్లించాలని సూచించారు. విద్యార్థులు ఏపరీక్షలో విఫలం చెందారో తమ అధికారులతో సమీక్షించి,ఆ సబ్జక్టులో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు. పదవ తరగతి ఫలితాలు వెల్లడైన సందర్భంగా డీఈవో రమేష్, ఇతర విద్యాశాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎస్వీఎస్.రమామణి, డీఈ.ఎమ్.వెంకట్రావు సీసీ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన స్రవంతి హై స్కూల్ గన్నవరం విద్యార్థిని విద్యార్థులు



**గన్నవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఈరోజు ప్రకటించిన2025-26 ఎస్ ఎస్ సి ఫలితాల లో స్రవంతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాల అత్యధిక మార్కులు 590 దీ.తన్మయి అనే విద్యార్థిని సాధించగా, వై.యశ్వంత్ పవన్-587 మార్కులు. ఎమ్.శరత్ బాబు 581 మార్కులు, 580 మార్కులు పైన 2 లి కి 570 మార్కులు పైన 11మంది, 560 మార్కులు పైన 14 మంది, 550 మార్కులు పైన 24 మంది, 500 మార్కులు పైన 58 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు . ఇంత మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఖ. రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం,మరియు విద్యార్థినీ -విద్యార్థులు కు అభినందనలు తెలిపారు. పాఠశాల మొత్తం పాస్ పర్సెంటేజ్ - 98%

# మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించిన వాసవి ఇంటర్నేషనల్ వాసవి వనిత వైస్ ప్రెసిడెంట్ కంచర్ల శశికళ



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక కేపిఆర్ కన్వర్షన్ హాల్ నందు శ్రీకర హాస్పటల్ సౌజన్యంతో వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్, కేపిఆర్ కన్వర్షన్ యాజమాన్యం శ్రీ శ్రీనివాస ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్ సంయుక్త సహకారంతో నిర్వహించు మెగా మెడికల్ క్యాంపు కంచర్ల శశికళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వాసవి క్లబ్ అధ్యక్షులు కుక్కడపు రూపేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం గుప్త కార్యదర్శి దోసపాటి సాయి, కోశాధికారి పెనుగొండ నాగమణికంఠ, డిపిఓ అత్తులూరి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి పి చక్రవర్తి, వాసవి ఐపిసి కుక్కడపు శ్రీ రామచంద్ర మూర్తి( గణపతి ), రీజనల్ చైర్ పర్సన్ ఎస్ కిరణ్ కుమార్, వాసవి వనిత అధ్యక్షురాలు మౌనిక, కోశాధికారి దేవి తదితరులు పాల్గొన్నారు. శ్రీకర హాస్పటల్ డాక్టర్లు కట్టమూడి హరీష్, డాక్టర్ ఎం వి సోమకృష్ణ, డాక్టర్ పి వంశవర్ధన్, డాక్టర్ టి ఇంద్రమోహన్ ఆర్థో జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ ఐ, బి ఎం డి తదితర వ్యాధులకు సంబంధించి పరీక్ష నిర్వహించి సలహాలతో పాటు మందుల ఉచితంగా అందించారు. కే పి ఆర్ కన్వర్షన్ హాల్ అధినేత కుక్కడపు శ్రీరామచంద్రమూర్తి మినరల్ మజ్జిగ పంపిణీ చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**తిరువూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** తిరువూరునాలుగు మండలాల వ్యవసాయ అధికారులతో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు వారి క్యాంపు కార్యాలయంలో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతులకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ధాన్యం సేకరణ ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల పనితీరు, రైతులకు ఎదురవుతున్న సమస్యలు గురించి సమగ్రంగా సమీక్షించారు..బి ప్రధానంగా చర్చించిన అంశాలు:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశంపై సమీక్షరైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయడం ధాన్యం నిల్వ కోసం గోదాములు సరిపడా ఉన్నాయా అనే అంశం పరిశీలనలారీలు సమయానికి అందుబాటులో లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చ గన్నీ బ్యాగుల కొరతపై సమీక్షా మరియు రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశాలుకొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలుకొనుగోలు కేంద్రాల్లో వేచి ఉండే సమయం తగ్గించడం తాగునీరు, షెడ్లు, తాత్కాలిక వసతి వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంరైతులకు సరైన సమాచారం అందించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం

**శాసనసభ్యులు వారు ఇచ్చిన సూచనలు:** రైతు సమస్యలను అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలిఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మండలంలో పరిస్థితులను రోజువారీగా మానిటరింగ్ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని స్పష్టం చేశారు.రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో పనులు జరపాలని ఆదేశించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని గౌరవ శాసనసభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే నర్సింగ్ విద్యార్థినికి 10000 ఆర్థిక సహకారం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అప్పనవీడుకు చెందిన పి వరలక్ష్మి అనే విద్యార్థి తణుకు ఆపిల్ విద్యాసంస్థలో ఫైనల్ ఇయర్ బీఎస్సీ నర్సింగ్ చదువుతున్నది ఆమెకు ఫీజు నిమిత్తం 10000 ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి గణేష్ బాబు, ట్రెజరర్ ఇందిరా దేవి, కన్వీనర్ ఘంటా సత్యనారాయణ, డైరెక్టర్లు సూర్యనారాయణ, రామచంద్రరావు, సుబ్బాచారి, సుబ్బారావు, రాజేశ్వరరావు, చలం, కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి, రాఘవేంద్రరావు, సత్యవతి, పాల్గొన్నారు. వరలక్ష్మి చక్కగా చదువుకొని మానవతా దృక్పథంతో సేవలు అందించాలని దీవించారు.

# రోడ్డు ఊడ్చిన డిఎల్డివో రమణ



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా డి ఎల్ డి ఓ రమణ రోడ్లు చీపురు పట్టి పరిశుభ్రం చేశారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఈవో హరికృష్ణ కుమార్, బిజెపి నాయకులు రామచంద్రరావు, శ్రీను, టిడిపి జిల్లా నాయకులు ఆకుల రాధ హెల్త్ మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చేయూత చారిటబుల్ సొసైటీ సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్

● ఎప్లాస్టిక్ ఎనీమియా బారిన పడిన విద్యార్థి చికిత్స నిమిత్తం కలెక్టర్ చేతుల మీదుగా చెక్ అందజేత




**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ని చేయూత చారిటబుల్ సొసైటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు యం.రవికుమార్ నేతృత్వంలోని బృందం కలెక్టర్ ను కలిసి డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.?అనంతరం, గత కొంతకాలంగా చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను రవికుమార్ కలెక్టర్ కు వివరించారు.నిరుపేదల ఆరోగ్యం, విద్యార్థులకు సహాయం మరియు అత్యవసర సమయాల్లో సంస్థ అందిస్తున్న సేవలను వారు ప్రస్తావించారు.సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్న చేయూత సొసైటీ కృషిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో సంస్థ చేపట్టే మంచి కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. కాకినాడ గాంధీనగర్ నందు నివసిస్తున్న ఇంటర్ విద్యార్థి డేవిడ్ రోషన్ ఎప్లాస్టిక్ ఎనీమియాతో బాధపడుతున్నాడు. అతని చికిత్స నిమిత్తం చేయూత సంస్థ ద్వారా సేకరించిన రూ. 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) చెక్ ను జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఒక నిరుపేద కుటుంబానికి సకాలంలో సహాయం అందించినందుకు కలెక్టర్ చేయూత సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేయూత చారిటబుల్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు భాషా, సునీల్, శ్రీనివాస్, సుధీర్, అలీం, పవన్, విష్ణు, నారాయణ మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై గోడౌన్ పరిశీలించిన ఆర్డీవో



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సివిల్ సప్లై గోడౌన్ ను ఆర్డీవో కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి పాల్గొన్నారు.

# విశ్వాబారతిలో 100 శాతం ఉత్తీర్ణత



**పెడన,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అత్యధికంగా రౌతుల.జ్యోతిక :585 మార్కులు అస్మా నమీన్: 577మార్కులు సాదియా. తబస్సుమ్ 574 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అనుమకొండ. గౌరీ ప్రసాద్ తెలిపారు. హాజరైన 23 మంది విద్యార్థుల్లో 14 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు తెలుగు మరియు లెక్కలు నందు 100/100 మార్కులు సాధించినట్లు ప్రతి సంవత్సరం తమ పాఠశాల 100% ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులు జి. బేబీ బి. శ్రీకాంత్ యస్ రాంబాబు పి. డి. లక్ష్మి తల్లిదండ్రులకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# టెన్త్ పాస్ అయిన విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..



**తిరువూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** తిరువూరు టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు గారు ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు అదేవిధంగా మీ అందరికీ తెలియజేసేది ఒకటే మార్కులు రాలేదని పాస్ అవ్వలేదని మనస్థాపం చెంది విద్యార్థులు ఎటువంటి అగత్యాలకు పాల్పడవద్దు ఒక రోజుతో ఆగిపోయేది కాదు జీవితం పాస్ అవకపోయినా మరలా రాసుకొని పాస్ అవ్వచ్చు మన జీవితం అనేది ముఖ్యం మనోధైర్యం తెచ్చుకుని ముందుకు వెళ్ళండి విజయాలు సాధించండి ఉన్నత శిఖరాలు చేరుకోండి జీవితంవిలువైనది కనుక విద్యార్థులు ఎవరు కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తల్లిదండ్రులకు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివించారు వారి కష్టాన్ని వృధా చేయవద్దు మంచి నిర్ణయంతో ముందుకు సాగండి అని డాక్టర్ నాగేశ్వరావు గారు విద్యార్థులకు' విజ్ఞప్తి చేశారు

# పెడన మండలం ప్రభుత్వ పాఠశాలల్లో 84 శాతం ఉత్తీర్ణత

-339 మంది పాస్..66 మంది ఫెయిల్





**పెడన,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పెడన మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 84% ఉత్తీర్ణత అయినట్లు ఎం ఈ వో సలోమి గురువారం తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో 7 జిల్లా పరిషత్ ఒకటి అంబేద్కర్ గురుకులం మొత్తం ఎనిమిది పాఠశాలలో 405 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 339 మంది (84 % ) ఉత్తీర్ణత సాధించారు. 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాలేదు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో మొత్తం మీద ఏడు ప్రైవేటు పాఠశాలలో 142 విద్యార్థులకు 136 మంది (96%) ఉత్తీర్ణతలయ్యారు. ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేదు. మొత్తం మీద మండలం ప్రభుత్వ మరియు ప్రైవేటు మొత్తం 15 పాఠశాలలో 547 మంది విద్యార్థులకు గాను 475 మంది విద్యార్థులు (87%) తో ఉత్తీర్ణత సాధించారు. 72 విద్యార్థులు ఉత్తీర్ణత కాలేదు.ప్రభుత్వ పాఠశాలలో పరసా పెడన మండలం తోటముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పరస చాందిని 590 మార్కులతో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.అదే పాఠశాలకు చెందిన ఎం.రమ్యశ్రీ 579 మార్కులతో రెండవ స్థానంలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందమూరు కు చెందిన జోగి సంకీర్తన 573 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.ప్రైవేట్ పాఠశాలల నుండి కొండేటి హెలిన శ్యామల స్కూల్ కి చెందిన విద్యార్థిని 591 మార్కులతో ప్రథమ స్థానంలోనూ విశ్వభారతి హై స్కూల్ కి చెందిన ఆర్.జ్యోతిక 585 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ అదే పాఠశాలకు చెందిన అస్మా సమీన్ 583 మార్కులతో శ్యామల హైస్కూల్ కు చెందిన అబ్దుల్ అలీ తృతీయ స్థానంలో నిలిచినట్టు సలోమి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి పెడనకు చెందిన బట్ట మోహనరావు- హైమవతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల విద్యార్థిని పరసా చాందిని 590 మార్కులతో జిల్లా స్థాయి లో 3 వ స్థానం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా మిఠాయి అందిస్తు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల విద్యాశాఖ అధికారులు సలోమి హరనాథ్ లు అభినందించారు.

# మండలంలో 89-శాతం ఉత్తీర్ణత సాధించిన 10 వ తరగతివిద్యార్థులు.....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలో 2025 26 విద్య సంవత్సరం లో 417 మంది విద్యార్థులకు గాను 370 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. మండలం మొత్తం మీద 89% ఉత్తీర్ణత సాధించడం జరిగినది. వీరిలో మండలి మొదటి స్థానం లో చినపాండ్రాక విద్యార్థినీ మెహజబ్బీన్ 589మార్కులతో (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినపాండ్రాక),రెండవ స్థానంలో పువ్వాడ నాగశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 587మార్కులతో(చిన గొల్లపాలెం) మూడవ స్థానంలో నడికుదిటి రాజకుమార్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోడు)586మార్కులతో నిలిచారు.100శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీలిపూడి గా నిలిచింది.వీరిని మండల విద్యాశాఖాధికారు లు 1&2 అన్వర్ జానీ,ప్రసాదరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ అభినందించారు.

# డివిజన్ స్థాయి రికార్డును బద్దలు కొట్టిన శ్రీ సిద్ధార్థ హై స్కూల్






**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ సిద్ధార్థ హై స్కూల్ డివిజన్ స్థాయి మొదటి మూడు ర్యాంకులు సాధించడంతో శ్రీ సిద్ధార్థ హై స్కూల్ చరిత్ర సృష్టించిందని సర్వత్రా అంటున్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో డివిజన్ స్థాయిలో 600 మార్కులకు 585 మార్కులు కే జోష్ అంజన్ సాయి ప్రథమ స్థానం, 584 మార్కులు వి మనోహర్ ద్వితీయ స్థానం, 579 మార్కులు బి మేఘన తృతీయ స్థానం సాధించినట్లు శ్రీ సిద్ధార్థ చైర్మన్ మేడా మోహనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. 170 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాక 92 శాతం ఉత్తీర్ణులు అయినట్టు చెప్పారు. 60 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని అత్యుత్తమ ఉత్తీర్ణ శాతం సాధించినందుకు సంస్థ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు దీప్తి శ్రీహర్ష తదితరులు ప్రధానోపాధ్యాయులు రమణ కుమార్ ఇన్చార్జి సందీప్ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ను అభినందించారు.

# షరతులు గల పట్టాల (చుక్కల భూములు) పై ఆంక్షలు ఎత్తివేసిన ప్రభుత్వం..

-ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బూరగడ్డ కిషన్ తేజ్





**పెడన,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** షరతులు గల పట్టాలపై( చుక్కలు భూమి )నిషేధం ఎత్తివేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చొరవ ప్రశంసనీయమన్నారు. చుక్కల భూముల కి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలంటూ కిషన్ తేజ్ ఇటీవల చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి హోదాలోఅప్పట్లో వినతి పత్రాలను అందించిన సంగతి తెలిసిందే. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్పటికీ కృష్ణాజిల్లాలో 18380ఎకరాలు ఎన్టీఆర్ జిల్లాలో 2651 ఎకరాల్లో రేజిస్ట్రేషన్ లు నిలిచిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ భూములకు సంబంధించి అధికారులవద్ద ఎలాంటి రికార్డులు లేవు. దీంతో భూముల లావాదేవీలు నిలిచిపోయాయి. 2015 సంవత్సరం నుంచి రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను చట్టం నుంచి తొలగించారు 22ఎ కింద నిషేధిత జాబితాలో చేర్చారు..బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు. అయితే పలుకుబడి కలిగిన వారు మాత్రం ఈ జాబితా నుంచి తమ భూములను తొలగించుకుని అధిక ధరలకు అమ్ముకుంటున్న సంఘటనలు జరిగాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ కిషన్ తేజ్ ప్రభుత్వప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చుక్కల భూములపై నిషేధాన్ని సడలిస్తూ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం పై భూ యజమానుల్లో కూడా హర్షం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని బూరగడ్డ కిషన్ తేజ్ విజ్ఞప్తి చేసారు.

### నాగారంలో పూర్తికాని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన

## నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి.



**కీసర, నాగారం, ఏప్రిల్ 30:(వార్తా ప్రభ)**నాగారం డివిజన్లో ఆన్ ప్రోగ్రెస్ లో ఉన్న రూపాయలు 25 కోట్ల పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి కి వినతి పత్రం అందజేసిన నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, సుమిత్ర సురేష్, మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, నాగారం 16వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజేటి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభంజనం: 100 శాతం ఉత్తీర్ణత







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30, (వార్తాప్రభ) :** పదవ తరగతి ఫలితాల్లో రంగారెడ్డి నగర్ డివిజన్, నంద నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు.

**ప్రతిభ చాటిన విద్యార్థులు** ఈ ఫలితాల్లో పాఠశాలకు చెందిన జెస్సికా 585 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, ఋషర 565 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరితో పాటు మరో 32 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారు.

**విద్యార్థులకు అభినందనలు** ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అరుణోదయ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.యం.ప్రతాప్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో ఘనవిజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారిని ఉత్తమంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు.

**మిన్నంటిన సంబరాలు** పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధీర్ రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పదో తరగతి ఫలితాల్లో విజయ్ గాయత్రి హవా





**కాకినాడ, ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక తూరంగి గ్రామంలోని విజయ గాయత్రి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో ఒకరికి 550 పైగా మార్కులు రావడం విశేషం. 600 మార్కులకు గాను, ఉంగరాల అమర్నాథ్ 589 మార్కులు పొంది ప్రథమ స్థానంలో నిలిచాడు. అక్కిశెట్టి వంశీకృష్ణ 579 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 576 మార్కులతో పేపకాయల లలిత, బొక్కా సంకల్పిత తృతీయ స్థానం సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

### ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కిడ్స్

## కాన్వెంట్ విద్యార్థులకు సన్మానం

**వేములవాడ, ఏప్రిల్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులను యా జమాన్యం, ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూల బుకేలు అందించి అభినందించారు.పరీక్షల్లో ఈ. వర్షిల్ 600లో 558 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. పి. సాత్విక 553, బి. లీలాకృష్ణ 544, ఎన్. సాయి కిరణ్ 538, సి.హెచ్. సాయి పూజిత్ 535 మార్కులు సాధించారు. అదేవిధంగా 500కు పైగా మార్కులు 19 మంది విద్యార్థులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియా, స్కూల్ అడ్వైజర్ కృష్ణచంద్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.చదువుతోపాటు ఇతర రంగాల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని యాజమాన్యం పేర్కొంది.

# వీహెచ్ఆర్ మానవతా సహాయం!!

- అనారోగ్యంతో బాధితునికి ఆర్థిక సహాయం
- వ్యాల్ల హరీష్ రెడ్డి మానవతా స్పర్శ
- పదివేల రూపాయలతో రహీముద్దీన్‌కు ధైర్యం

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన ముహమ్మద్ రహీముద్దీన్ గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యాడు. కుటుంబ భారం, ఆరోగ్య సమస్యలతో మనోధైర్యం కోల్పోయిన ఆయన పరిస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి గురువారం పార్టీ శ్రేణులతో కలిసి రహీముద్దీన్ ఇంటికి వెళ్లారు. ఆయనకు వైద్య ఖర్చుల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రహీముద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రహీముద్దీన్ పరిస్థితి పట్ల పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సహాయం స్థానిక ప్రజల్లో సానుకూల స్పందన రేపింది. నాయకుల మానవతా దృక్పథం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. రహీముద్దీన్ కుటుంబం ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సంఘటన



బీఆర్ఎస్ పార్టీ సామాజిక బాధ్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొలాడి శ్రీనివాసరావు, జాహిద్ పాషా, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, నూతి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత!!

- ఆర్.జి.1 జీఎం లలిత్ కుమార్
- భూమి పరిరక్షణ ప్రతిజ్ఞ పత్రం విడుదల
- కాలుష్యంపై ఆందోళన
- విటిసిలో అవగాహన కార్యక్రమం
- గ్రీన్ వారియర్ ప్రతినిధి హాజరు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ధరిత్రి దినోత్సవం, 'భూమి నెల' సందర్భంగా సింగరేణి ఆర్.జీ.-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తన కార్యాలయంలో "భూమి పరిరక్షణ ప్రతిజ్ఞ" పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ ఉష్ణోగ్రతల పెరుగుదల, కాలుష్యం కారణంగా మానవ జీవనంలో అనేక ప్రతికూల మార్పులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో రసాయనాల అతి వినియోగంతో భూసారం దెబ్బతిని భవిష్యత్తులో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహతో మెలిగి భూమిని కాలుష్య రహితంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎం ఆదేశాల మేరకు ఏరియా పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కేంద్రంలో భూమి పరిరక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ధరిత్రి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జీఎం లలిత్ కుమార్ స్పష్టం చేశారు. ఇందులో పదవీ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగి, 'గ్రీన్ వారియర్' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ పాల్గొని పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి శిక్షణ కేంద్ర నిర్వాహకులు మాధవరెడ్డి, పర్యావరణ అధికారులు వేణు, వేణుగోపాల్, శిక్షకులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలోడంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు...

**నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి.**



**కీసర, దమ్మాయిగూడ, ఏప్రిల్ 30:(వార్తా ప్రభ)**దమ్మాయిగూడ లో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ బాధితుల జేఏసీ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రజలు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం రోజు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్ల కింద కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు 350 ఎకరాలు కేటాయించి జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం, రాంపల్లి పరిసర ప్రాంతాలను సర్వ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నేను మంత్రిగా ఉన్నన్ని రోజులు డంపింగ్ యార్డ్ నుండి వాసన మురుగునీరు రాకుండా 150 కోట్ల తో క్యాంపింగ్ తో పాటు 500 కోట్లతో పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి అయ్యేవిధంగా ఏర్పాటు చేశామని,డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సిటీ నుండి వచ్చే చెత్తను నాలుగు దిక్కుల పంపించడానికి అన్ని ఏర్పాట్లు కూడా చేశామని, దానికి సంబంధించి నాలుగు ప్రాంతాలలో నాలుగు డంపింగ్ యార్డులకు ప్లేస్ కూడా గుర్తించామని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వాటన్నింటినీ తుంగలో తొక్కి రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కోర్టులు కూడా ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన డంపింగ్ యార్డ్ యాజమాన్యం పట్టించుకోకుండా రూల్స్ కు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రెండు రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి డంపింగ్ యార్డ్ వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కి మెమోరాండం ఇవ్వడానికి వెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇకనుండి ప్రజల కు మద్దతుగా, డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మా పోరాటం ఉంటుందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించకపోతే కోర్టు ద్వారా న్యాయపోరాటం చేస్తాం- సి.పి.ఐ.

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ):** మాదాపూర్ పరిధిలోని కానామెట్టు చెరువును కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు,టీ రామకృష్ణ డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి సర్వే నంబర్ పేరుతో చెరువును ఆక్రమిస్తున్నారని వారు ఆరోపించారు.లేని సర్వే నంబర్లు సృష్టించి చెరువులు, నాలాలను మాయం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పేదల గుడిసెలను కూల్చే హైడ్రా అధికారులు ధనవంతుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అక్రమ నిర్మాణాలను కూల్చి, కబ్జాదారులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే అధికారులు కుమ్మక్కయ్యారనే భావన కలుగుతుందని హెచ్చరించారు.అవసరమైతే కలెక్టర్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసి,స్పందన లేకపోతే కోర్టు



ద్వారా న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసనలో సీపీఐ నాయకులు కె.చందు యాదవ్,కె.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సారథికి ఆత్మీయ వీడ్కోలు!

**హైదరాబాద్:ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం వేదికగా నిర్వహించిన వీడ్కోలు వేడుక అత్యంత ఘనంగా, ఆత్మీయతతో కూడిన వాతావరణంలో సాగింది. సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, తనదైన ముద్ర వేసిన డిజిపి బి. శివధర్ రెడ్డి నిష్క్రమణ సమయంలో సహచర అధికారులు, సిబ్బంది భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమ ఆరంభంలో, శివధర్ రెడ్డి తన బాధ్యతలను శాంతిభద్రతల డిజిపి మహేష్ ఎం. భగవత్ కు అప్పగించారు. నూతన డిజిపి గా సి.వి. ఆనంద్ బాధ్యతలు స్వీకరించే వరకు, ఇన్చార్జ్ డీజీపీగా మహేష్ భగవత్ వ్యవహరించనున్నారు. అధికారిక బదిలీ ప్రక్రియ అనంతరం, వీడ్కోలు పలికేందుకు తరలివచ్చిన ఐపిఎస్ అధికారులు, సిబ్బంది కి చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ తనను కలిసేందుకు వచ్చిన కరచాలనం చేస్తూ, ఆత్మీయంగా పలకరిస్తూ శివధర్ రెడ్డి ముందుకు సాగారు.అనంతరం పూలతో అలంకరించిన వాహనంపై నిలబడి, అందరికీ చేతులు ఊపుతూ అభివాదం చేశారు. పోలీసు సంప్రదాయంలో అత్యంత గౌరవప్రదమైన రీతిలో ఐపిఎస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని తాగుతుండగా, ఇతర సిబ్బంది డిజిపి పై పూలు చల్లుతూ కార్యాలయ ప్రధాన ద్వారం వరకు సాగనంపారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ



తమ ప్రియతమ అధికారికి వీడ్కోలు పలుకుతుంటే, ఆ ప్రాంగణం మొత్తం భావోద్వేగంతో నిండిపోయింది. టిజిసిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, శాంతి భద్రతల డీజీపీ మహేష్ ఎం. భగవత్, టిఎస్ఎల్పిఆర్బి చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయకుమార్ లతో పాటు పలువురు ఐపిఎస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు సాదర వీడ్కోలు పలికారు. చివరగా, ప్రధాన గేటు వద్దకు చేరుకున్న శివధర్ రెడ్డి అందరి కృతజ్ఞతలను స్వీకరిస్తూ తన వాహనంలో వెళ్లారు.

# హైదరాబాద్

## మేడే దినోత్సవ వేడుకలకు... పెద్ద ఎత్తున హాజరుకండి.

- కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే వాల్ పోస్టల్ ఆవిష్కరణ.
- సిఐటియు జిల్లా నాయకులు శివ నారాయణ.




**జవహర్ నగర్, ఏప్రిల్ 30: (వార్తా ప్రభ)**మేడే దినోత్సవ వేడుకలకు జవహర్ నగర్ పరిధిలోని కార్మికులు యువకులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున హాజరుకావాలని సిఐటియు జిల్లా నాయకులు శివ నారాయణ పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివ నారాయణ హాజరై మాట్లాడుతూ మేడే సందర్భంగా జవహర్ నగర్ లోని సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని మే డే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. మేడే దినోత్సవం కార్మికులకు ముఖ్యమైన పండుగ లాంటిదని ఇలాంటి వేడుకను కనీ విని ఎరగని రీతిలో నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నే సురేందర్, సిఐటియు నాయకులు నాగేశ్వర్, బీసీ డబ్ల్యూ జిల్లా నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలు అవసరం. - ఏం.ఎల్. ఏ.గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో సిఎంసి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్--2026ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఏప్రిల్ 25 నుంచి మే 31 వరకు క్యాంప్ కొనసాగనుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను ప్రోత్సహించాలని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాది బైరి విజయ్ కుమార్ కు ప్రతిష్టాత్మక దళిత రత్న పురస్కారం



**కోరుట్ల,ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది బైరి విజయ్ కుమార్ దళిత రత్న పురస్కారం అందించారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో డా. బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బైరి విజయ్ కుమార్ ప్రతిష్టాత్మక దళిత రత్నపురస్కారం అందించారు. ప్రతి యేటా దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యావంతులు, సామాజిక వేత్తలు, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి అందించే ప్రతిష్టాత్మకమైన "దళిత రత్న" అవార్డు ఈయేడు న్యాయవాద వృత్తిలో 19 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్న బైరి విజయ్ కుమార్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి సత్కరించడం అమిత ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం దళిత సమాజం పట్ల నా బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత న్యాయ పరమైన సేవలను దళిత జాతికి, నిమ్న వర్గాలకు అందిస్తూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.పురస్కారం అందజేసిన కమిటీ సభ్యులకు, ఎస్సీ ఉపకులాల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం, మేరీ మాదిగకు కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బైరి విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులకు ప్రోత్సాహాన్ని అందించేలా, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బైరి విజయ్ కుమార్ వెల్లడించారు.బైరి విజయ్ కుమార్ ఈ అవార్డు ఎంపిక కావడం పట్ల సీనియర్ న్యాయవాది గంగుల రాంగోపాల్,కాటుకం రాజేష్,సుతారి శ్రీనివాస్, జర్నలిస్టులు మహ్మద్ సాజీత్ అలీ, బోద్దూరి సతీష్, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు..

# ఎడిటోరియల్

## 30 ఏళ్లలో ఎగ్జిట్ పోల్స్ వాస్తవరూపం దాల్చిందెంత?

కొద్ది నెలలుగా సా..గుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు (కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్, సిక్కిం) సంబంధించి కీలకమైన పోలింగ్ ప్రక్రియ నిన్నటితో (బుధవారం) ముగిసింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మే నాలుగు (సోమవారం) ఉదయం నుంచి ప్రారంభం కానుంది. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయానికి ఏ రాష్ట్రం ఎవరికి అన్న విషయంపై ఫుల్ క్లారిటీ రానుంది. పోలింగ్ పూర్తైన నేపథ్యంలో వివిధ మీడియా సంస్థలు.. ఇతర సర్వే సంస్థలు ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో ఫలితాలు ఎలా ఉంటాయి? ఏ రాష్ట్రంలో ఎవరికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న దానిపై తమ అంచనాల్ని వెల్లడించారు. ఇలాంటి వేళ వచ్చే ఆసక్తికర ప్రశ్న ఏమంటే.. ఎగ్జిట్ పోల్స్ ఏమేరకు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి? అన్నది. గడిచిన ముప్ఫై ఏళ్లలో దేశ వ్యాప్తంగా జరిగిన పలు కీలక ఎన్నికల సందర్భంగా చేపట్టిన ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నాయన్నది చూస్తే.. ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. చాలా సందర్భాల్లో ఎగ్జిట్ పోల్స్ ఏ పార్టీలు గెలుస్తాయన్న అంశాన్ని మాత్రం సరిగానే అంచనా వేశాయి. కాకుంటే.. గెలుపు తీవ్రత కానీ.. ఓటమి తీవ్రతను మాత్రం అంచనా వేసే విషయంలో మాత్రం చతికిలపడిన పరిస్థితి. గెలుపు ఎవరిది? ఓటమి ఎవరిది? అన్న విషయంపై మాత్రం సరిగానే అంచనా వేసిన పరిస్థితి. ఎగ్జిట్ పోల్స్ కు దగ్గరగా వాస్తవ ఫలితాలు ఉన్న ఎన్నికల్ని చూస్తే.. అసలు విషయం అర్థమవుతుంది. 1998లో లోక్ సభలో బీజేపీ నాయకత్వంలోని కూటమికి 260 స్థానాలు వస్తాయని అంచనా వేస్తే.. అప్పుడు 254 స్థానాలు వ్చాయి. 1999లో లోక్ సభలో 280 స్థానాలు అంచనా వేస్తే 303 స్థానాల్లో బీజేపీ గెలుపొందింది. 2014లో లోక్ సభలో ఎన్డీయేకు 280-300 స్థానాలు వస్తాయని అంచనా వేస్తే 336 స్థానాలు దక్కాయి. అదే సమయంలో 2019లో లోక్ సభలో ఎన్డీయేకు 300-350స్థానాలు వస్తాయని అంచనా వేస్తే 353 స్థానాల్ని దక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల విషయానికి వస్తే 2006లో కేరళ ఎన్నికల్లో ఎల్ డీఎఫ్ కు 15-105 స్థానాలు వస్తాయని అంచనా వేస్తే 99 స్థానాలు వచ్చాయి. 2011లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమికి 140-160 స్థానాలు వస్తాయని అంచనా వేస్తే 150స్థానాలు వచ్చాయి. 2016 తమిళనాడు ఎన్నికల్లో అన్నాడీఎంకేకు 130-150 స్థానాలు వస్తాయని అంనా వేస్తే.. 136 స్థానాల్ని సొంతం చేసుకుంది. 2016లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమత పార్టీ (టీఎంసీ) 210-230స్థానాలు వస్తాయని అంచనా వేస్తే.. 211 స్థానాలు వచ్చాయి. అదే సమయంలో కొన్ని సందర్భాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పిన పరిస్థితిని మర్చిపోలేం. ఈసారి ఎగ్జిట్ పోల్స్ ఎంతమేర వాస్తవ రూపం దాల్చాయన్నది తేలాలంటే మరో నాలుగు రోజులు వెయిట్ చేయాల్సిందే.

## ప్రాంతం ఏదైనా ప్రాధాన్యత మాత్రం ఒక్కటే ఎంపీ చిన్ని

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 1500 కేఎల్ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని ఎమ్మెల్యే బోండా ఉమ రూ13 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించి స్థానిక ప్రజానీకానికి తాగునీటి కష్టాలకు స్వస్తి చెప్పిన ఎంపీ ఎమ్మెల్యే**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ నందమూరి నగర్ వైవి రావు ఎస్టేట్స్ నందు 1500 కేఎల్ సామర్థ్యంతో ఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ ను ఎంపి కేశినేని చిన్ని ఎమ్మెల్యే బొండాఉమా కలిసి గురువారం ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి కుళాయి ద్వారా బిందెలతో నీటిని నింపి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రాంతం ఏదైనా ప్రాధాన్యత అందరికీ సమానమేనని ఎంపీ చిన్ని తెలియజేశారు. త్రాగునీటి సమస్య ఉన్న ప్రతి ప్రాంతంలో ప్రభుత్వ సహాయ సహకారాలతో త్రాగునీటి సమస్యను రూపుమాపే లక్ష్యంగానే పనిచేస్తున్నామని తెలియజేశారు .గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల త్రాగునీటి సమస్య ఏర్పడిందని కోటమీ ప్రభుత్వం దాన్ని రూపుమాపేందుకు అన్ని విధాల కృషి చేస్తుందని తెలియజేశారు. శివారు ప్రాంతాల్లో సైతం అన్ని ప్రాంతాలకు ఇచ్చే సమాన ప్రాధాన్యతే ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి సూచనలు చేశారని తెలియజేశారు. వాటర్ ట్యాంక్ వల్ల మహిళలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న త్రాగునీటి సమస్య తీరిందని గుర్తు చేశారు. సుమారు 13 కోట్ల వ్యయంతో 15 ఆర్థిక సంఘం ఏఎంఆర్యుటి పథకం జనరల్ ఫండ్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో జరిగిన సమావేశంలో విజయవాడ నగరంలోని ప్రధాన సమస్యలు చర్చించామని ఎంపీ గుర్తుచేశారు. అమరావతి తరహాలోనే విజయవాడ ను సైతం అందంగా అభివృద్ధి పథంగా తీర్చిదిద్దేందుకు కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోండా ఉమా మాజీ కార్పొరేటర్లు డివిజన్ ఇన్చార్జులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వీరితో జాగ్రత్త!!

అర్థం చేసుకోలేని
లోపాలు వెదకు వారిని
స్నేహించుట అనవసరము
హానికరమైన వాటిని
బంధం విలువ తెలియని
నైతిక విలువలు లేని
మానవత్వమే లేని
వారితో కడు జాగ్రత్త
కఠినమైన మనసులతో
ప్రేమలేని మనుషులతో
సరికాదు సహవాసము
మిగులునోయ్! వనవాసము
ఉపయోగమే ఉండాలి
మంచితనమే పండాలి



లేకపోతే జీవితము
ఎండమావుల సమానము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## ఎస్ ఎస్ సీ ఫలితాల్లో ఉర్దూ పాఠశాల మార్కుల ప్రభంజనం...



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 53వ డివిజన్ నందు ఉన్న మౌలానా ఆజాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మైనార్టీ విద్యార్థులు ఎస్ ఎస్ సీ ఫలితాల్లో సత్తా చాటటం జరిగింది. ఇంగ్లీష్ మీడియం విభాగం నందు 542 మార్కులతో బల్కీస్ ఫాతిమా ప్రథమ స్థానంలో నిలవగా... అబూబకర్ 456 మార్కులతో ఉర్దూ మీడియం నందు ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం నుంచి బల్కిజ్ ఫాతిమా షాహిన్ పర్వీన్, అమీన్, సాయిస్థాజబిన్ లు 500 పైగా మార్కులు సాధించారు. ఉర్దూ మీడియం నుంచి అబూబకర్,రిహాన్ పాషా, బాజీ బాబు మొదటి మూడు స్థానాల్లో నిలవడం జరిగింది. ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ మీడియం నందు ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను స్థానిక మాజీ కార్పొరేటర్ మహదేవ అప్పాజీరావు శాలువాతో సత్కరించి మెడల్స్ బహూకరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు అందించిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు అందుకోవటం జరిగింది అని, 82% సాధించటం జరిగిందని హెచ్ఎం కే కళ్యాణి తెలియజేసారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు జూపూడి రామకృష్ణ మరియు మౌలానా ఆజాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం సమిష్టిగా అవలంబించి 8 "గృహ సందర్శన " అనే వినూత్న కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని స్థానిక 53 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ రావు హర్షాన్ని వ్యక్తం చేసి ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. గురువారం తల్లిదండ్రులకు మౌలానా ఆజాద్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులను చదివించడం వారికి సంతోషాన్ని అందించింది అని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## కెబిఎన్ లో క్లినికల్ రీసెర్చ్ పిజి డిప్లమో కోర్సు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30:(వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్య పరిశోధన రంగంలో విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దేందకు తమ కళాశాలలో పిజి డిప్లమో ఇన్ క్లినికల్ రీసెర్చి కోర్సు ప్రారంభిస్తున్నట్లు కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. గురువారం తమ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావుతో కలిసి కోర్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. శ్రీనివాసు మాట్లాడుతూ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలపై దృష్టి సారించి, ఈ కోర్సు ద్వారా క్లినికల్ ట్రయల్స్‌పై విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం పెంపొందించేలా శిక్షణ ఇస్తామన్నారు. కోవాగ్జియాన్ క్లినికల్ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని, ఈ సంస్థ ద్వారా ప్రముఖ క్లినికల్ రీసెర్చ్ సంస్థల్లో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఒక సంవత్సరం వ్యవధి కలిగిన ఈ కోర్సులో చేరటానికి లైఫ్ సైన్సెస్, ఫార్మసీ, బయోటెక్నాలజీ, అలైడ్ హెల్త్ తదితర కోర్సులు చదువుతున్న లేదా పూర్తి చేసిన గ్రాడ్యుయేట్లు అర్హులని చెప్పారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండు మాధ్యమాల్లోనూ తరగతులు నిర్వహిస్తామన్నారు. కోర్సు అనంతరం ప్లేస్ మెంట్ వరకు విద్యార్థులకు సహకారం అందిస్తామన్నారు. డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ క్లినికల్ రీసెర్చ్ సంస్థల ద్వారా ప్రత్యక్ష ప్రాజెక్ట్ లు ఇప్పించి, ఉత్తమమైన శిక్షణ అందజేస్తామన్నారు. దీనితో పాటు రిమోట్ ప్రాజెక్ట్ ల ద్వారా రియల్ టైం క్లినికల్ ట్రయల్ అనుభవం కల్పిస్తామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్, కోర్సు కో ఆర్డినేటర్ డాక్టర్ ఒ.శైలజ పాల్గొన్నారు.



## హరితాంధ్రప్రదేశ్లో భాగంగా మొక్కల పంపిణీ

**కుటుంబంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను పెంచాలి**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన హరితాంధ్రప్రదేశ్ నిర్మించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద విఎంసి సిబ్బందికి పూల మొక్కలను కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత కాలుష్యం దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన హరితాంధ్రప్రదేశ్ లో భాగంగా నగర ప్రజలకు వారి ఇళ్లలో మిద్దె పైన పూల మొక్కలను పెంచుకునే అవకాశం కల్పించే దిశగా నగరపాలక సంస్థ 10,000 ఉచిత పూల మొక్కలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలను పెంచే అలవాటు చేసుకోవాలని, కుటుంబ సభ్యుల్లో ఉండే ప్రతి ఒక్కరికి కనీసం ఒక మొక్క అయినా ఇంట్లో ఉండాలని, అప్పుడే కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ఆరోగ్యకరమైన శ్వాసని ప్రతి ఒక్కరు తీసుకోగలుగుతారని అన్నారు. ఒకవైపు నగరపాలక సంస్థ రోడ్లకి ఇరువైపులా, మీడియన్ లలో, అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలను నాటే కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రజలు కూడా తమ వంతు కృషిగా ప్రతి ఇంట్లో మొక్కలను పెంచాలని అన్నారు. పూల మొక్కలను ఎన్జీవోలు, టెర్రస్ గార్డెన్ గ్రూపులు, స్కూళ్లు, స్వయం సహాయక బృందాలు, పార్కుల అసోసియేషన్ల సహాయంతో ఉచితంగా పంపిణీ చేస్తున్నప్పటికీ, నగర ప్రజలు ఉచితంగా పూల మొక్కలను తీసుకునేందుకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉద్యానవన శాఖను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ మేనేజర్ వి. ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ప్రగతి పథానికి దిక్సూచి -జన గణన
## 2027లో ప్రజలందరూ పాల్గొనండి

**జన గణన చేసే యెన్యుమరేటర్లకు సహకరించండి**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మరియు చీఫ్ సెన్సస్ ఆఫీసర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ ప్రగతి పథానికి దిక్సూచి జన గణన – 2027లో ప్రజలందరూ పాల్గొనాలని విజయవాడ నగరపాలక సంస్థ మరియు చీఫ్ సెన్సెస్ ఆఫీసర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. తొలిదశలో భాగంగా ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు ఇండ్ల గణన (జఝుచీఝఖా–2027) జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి 3 రోజులు ఎన్యూమరేటర్లందరూ వారికి కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా తిరిగి పూర్తి అవగాహన తెచ్చుకుంటారని, తదుపరి ప్రతి ఒక ఎన్యూమరేటర్ వారికి కేటాయించినఅన్ని ఇండ్లను సందర్శించి ప్రజల నుండి వివరాలు స్వీకరిస్తారని, కావున ఇందులో ప్రజలు కీలకభాగస్వాములై ప్రక్రియను విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణనలో తొలిసారిగా డిజిటల్ విధానం అందుబాటులోకి వచ్చిందని.. కీలకమైన జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విధిగాబిల్డింగ్ నంబరు, కుటుంబంలో మొత్తం సభ్యులు, ఇంటి యాజమాన్య స్థితి, తాగునీటికి ప్రధాన వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ సౌకర్యం ఇలా 34 అంశాలకు సంబంధించినవివరాలను ఎన్యూమరేటర్లకి తెలియపరిచి ఇండ్ల గణన ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ది.16.04.2026 నుండి 30.04.2026 వరకు https://se.census.gov.in పోర్టల్లోప్రజలు పొందుపరిచిన వివరాలకు సంబంధించి వారికి వచ్చిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐ.డి ని ఎన్యూమరేటర్లకి ఇచ్చిన తర్వాత వారు మీరు పొందుపరచిన వివరాలను చదివి వినిపించిన తరువాత ఏదైనా మార్పులు,చేర్పులు చేయవలసియున్న యెడల ఎన్యూమరేటర్లు సదరు వివరములు సరిచేసి వాలిడేట్ చేస్తారు. ఇండ్ల గణన మరియు జనగణకు సంబంధించి ప్రజలు ఎటువంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని మరియు ప్రభుత్వ పథకాలకు జనగణకు ఎటువంటి సంబంధం లేదని కావున సరైన వివరాలను విధిగా ఎన్యూమరేటర్లకు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ 30 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా సమీక్షించి ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మే 1 నుండి 30 వరకు కలెక్టర్ వారి కార్యాలయములో జనగణన ప్రక్రియ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454 అందుబాటులో ఉంటుందని ప్రజలు జనగణనకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల పై నెంబర్ ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. ఇండ్ల గణనలో ప్రజలందరూ పాల్గొని దేశ ప్రగతి నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయ భేరి

**595 మార్కులుతో మండల ప్రథమ స్థానాన్ని దక్కించుకున్న కొర్రపాటి యస్విత**



**చేజర్ల ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో చేజర్ల మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 157 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా వారిలో 138 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మంచి ఫలితాలను సాధించారు. విశేషంగా ఉత్తీర్ణులైన విద్యార్థులలో 56 మంది 500కి పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ నాగుల వెల్లటూరు విద్యార్థిని కొర్రకూటి యశ్వీత 595 మార్కులతో సాధించగా ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ తూర్పుపల్లి విద్యార్థిని గంగవరం వైష్ణవి 592 మార్కులు పొందారు. తృతీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ మాముడూరు పాఠశాల విద్యార్థి చీకుర్తి వెంకట మహిధర్ 590 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరినీ మండల విద్యాశాఖాధికారులు హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## టెన్త్ పరీక్షల్లో శ్రీ గౌతమ్ హై స్కూల్ విద్యార్థుల విజయ భేరి

**స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులను అభినందించిన హైస్కూల్ అధినేత సూర్యారావు**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**పదవ తరగతి పరీక్షల్లో చిట్టి నగర్ లోని శ్రీ గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణులై అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయభేరి మ్రోగించారు. టెన్త్ పరీక్షల్లో 581 మార్కులు సాధించిన జి.శివ కార్తీక్ స్కూల్ టాపర్ గా నిలిచాడు. అలాగే 574 మార్కులతో కె.ప్రణీత్ ద్వితీయ స్థానంలో, 570 మార్కులతో ఆర్. అఖిల్ కుమార్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్లో విజయోత్సవ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్. సూర్యారావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని, వారిలో 98% ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా తమ విద్యాసంస్థలు టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయభేరి మ్రోగిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి. తులసి పర్యవేక్షించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్, ఇన్చార్జులు ఉమ, రేష్మ, మధులత, శ్రీదేవి సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూలు సిబ్బంది మిఠాయిలు పంచుకొని ఆనందోత్సాహాలతో బాణ సంచా కాల్చి సందడి చేశారు.

## వర్షపు నీటి నిలవలు రోడ్ల పైన ఉండకుండా చర్యలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షపు నీటి నిలువలు రోడ్లపై ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్, లయోలా కాలేజ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్, మొగల్రాజపురం, ధర్నా చౌక్ గాంధీనగర్, రామకృష్ణాపురం, దేవినగర్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్ల పైన ఎట్టి పరిస్థితిలో ఉండరాదని, అకాల వర్షానికి మాంసం రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు నీటి నిల్వలను తొలగిస్తుండాలని అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రతిరోజు డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం జరుగుతూ ఉండాలని, అప్పుడే వర్షం పడినప్పుడు రోడ్లమీద నీటి నీళ్లలో ఉండవని అన్నారు. ఇప్పుడు మీరు కారువలో గుర్రపు డెక్కలు ఎక్కువగా ఉండటం గమనించి ఇంజనీరింగ్ మరియు ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి గుర్రపు డెకలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ఠాగూర్ పాఠశాల విద్యార్థులు

**అనుమసముద్రంపేట ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు పాఠశాలకు చెందిన బి సాత్విక్ 600మార్కులకు గాను 584 మార్కులు సాధించారు అలాగే పివి హేమ శృతి 583 మార్కులు సయ్యద్ అబ్రార్ హుస్సేన్ 572 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు అలాగే



పాఠశాలలోనే 550 మార్కుల పైన పదిమంది విద్యార్థులు సాధించగా 5 00 మార్కుల పైన 24 మంది విద్యార్థులు సాధించినట్లు కరస్పాండెంట్ వెంకటరమణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కే దొరసామిరెడ్డిలు తెలిపారు ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# హోటళ్లలో మనం తినే ఆహారం ఎంత సురక్షితం...?

- హోటళ్ల ఆహార నాణ్యతపై పలు అనుమానాలు ● వినియోగదారుల్లో ఆందోళన ● భోజన ప్రియులకు పొంచి ఉన్న ప్రమాదం
- కనుచూపు జాడలో కనిపించని ఫుడ్ సేఫ్టీ ● స్థానిక అధికారులకు పైసలు చాలు... నిబంధనలు అక్కర్లేదు







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లలో ఆహార తయారీ విధానంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా బిర్యానీ హోటల్స్...! ఇక టిఫిన్ సెంటర్లు, బేకరీలు, రోడ్డు పక్కన టిఫిన్ బళ్ళు సంగతి చెప్పనక్కర్లేదు. హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించటం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వినియోగదారుల్లో భయం పెరుగుతోంది... ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు, తనిఖీలు చేసిన చరిత్ర వినలేదు. స్థానిక అధికారులకు పైసలు చాలు నిబంధనలు అక్కర్లేదు. వంట గదుల్లో సరైన పరిశుభ్రత లేకపోవడం, ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయకపోవడం వంటి సమస్యలు బయటపడుతున్నాయి. ఇందులో అత్యంత ఆందోళన కలిగిస్తున్న అంశం వంట నూనె వినియోగించడం. స్వీట్లు, హాట్ ఐటమ్స్ తయారీలో ఉపయోగించిన నూనెను మళ్లీ బజ్జీలు, గారెలు, పకోడీలు వంటి పదార్థాల కోసం రెండు, మూడు రోజులు వరకు ఉపయోగించడం, అనం తరం అదే నూనెను భోజన హోటల్లో కూరలు వండటానికి, బిర్యానీలు తయా రు చేయడానికి వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒకసారి ఉపయోగించిన నూనెను పారేయకుండా, రోజులు తరబడి మళ్లీ మళ్లీ వాడటం ఆరోగ్యానికి ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిబారిన పడి అనారోగ్య సమస్యలు తలెత్తిన వారు కూడా లేకపోలేదు. పునర్వినియోగ నూనెల్లో హానికర రసాయనాలు ఏర్పడే అవకాశం ఉందని, ఇవి దీర్ఘకాలంలో గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు, జీర్ణసంబంధిత సమస్యలు. ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. హోటల్ యజమానులు ఖర్చులు తగ్గించుకోవడం కోసం, అధిక లాభార్జన కు ఉపయోగించిన కాక నూనెను మరలా మరలా ఉపయోగించి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం లేచిన దగ్గర నుండి యాంత్రిక జీవితంలో ఆహారాన్ని ఇంటి వద్ద తయారు చేసుకునే సమయం లేకపోవడంతో వినియోగద రులు హోటల్లో పై ఆధార పడుతు న్నారు దీనిని అదునుగా చూసు కొని హోటల్ యాజమానులు నాణ్యతకు తిలోదకా లు ఇస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా డుతున్న ప్రముఖ హోటల్ లను నియం త్రించ డానికి ఆహార భద్రత అధికారు లను తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికా రులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని హోటళ్లపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 594 మార్కులు సాధించిన లుంబిని విద్యార్థి హేమతేజ



**చేజర్ల ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** చేజర్ల మండల కేంద్రంలో బోడిపాడు లో ఉన్న లుంబిని విద్యాలయం విద్యార్థి యు. హేమతేజ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచార ు. గతంలో ఈ పాఠశాల ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే అయితే ఈ సంవత్సరం పది పరీక్ష ఫలితాల్లో ద్వితీయ స్థానం సంపాదించడం పట్ల అటు పాఠశాల యాజమాన్యం మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు లుంబిని విద్యాలయం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మంచి మార్కులు తీసుకొస్తున్న లుంబిని విద్యాలయం యాజమాన్యం అందరి నుండి ప్రశంసలు అందుకున్నారు.

# జర్నలిస్టు హత్యపై మర్రిపాడు లో నిరసన గళం

**రౌడీషీటర్ తమీమ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**తహసీల్దారుకు వినతి పత్రం అందజేసిన మీడియా ప్రతినిధులు**





**ఆత్మకూరు ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** చిత్తూరు జిల్లా వి. కోటలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ నెల్లూరు జిల్లా మర్రిపాడు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరిని హత్య చేసిన రౌడీషీటర్ తమీమ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని జర్నలిస్టులు కోరారు. జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పత్రికా ప్రతినిధుల రక్షణకు సమగ్ర విధానాలు రూపొందించాలని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనునిత్యం సమస్యలపై శ్రమించే జర్నలిస్టులకు రక్షణ కరువైందని ఇందులో భాగంగానే ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య జరిగిందని ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని లేని పక్షంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గిత్తల రవి వెంకటేశ్వర్లు కన్నెమరకల రమణయ్య వేణు చిరంజీవి ఇబ్రహీం రియాజ్ ఖాదర్ వలి రత్తయ్య జాన్సన్ మేకల ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో శ్రీ త్రికోటేశ్వర విద్యార్థుల ప్రభంజనం



**చేజర్ల ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో చేజర్ల మండలం ఆదురుపల్లి శ్రీ త్రికోటేశ్వర విద్యాలయం విద్యార్థులు వరుసగా మూడు సంవత్సరాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయిలో ఏకైక విద్యాసంస్థగా ప్రభంజనం సృష్టించారని 21 మందికి 21 మంది ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారని ఆ పాఠశాల కరస్పాడెంట్ నరసారెడ్డి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. మొత్తం 600 మార్కులకు గాను 589 కనక మవంతిక 589 రితిక 581 దీక్షిత 575 జ్యోత్స్నప్రియ 572 జాహ్నవి 555 మోక్షిత సాధించారు. గ్రూప్ సబ్జెక్టులైన గణితం మరియు సాంఘిక శాస్త్రం లో 100 కి 100 మార్కులు సాధించారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృషి చేసిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు లో పదవ తరగతి ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత







**ఆత్మకూరు ఏప్రిల్ 30 (వార్తాప్రభ)** పదవ తరగతి ఫలితాలలో మర్రిపాడు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. మండల స్థాయి లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య ధనలక్ష్మి తెలియజేశారు. నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన పి.గోవర్ధన్ గతంలో ఎన్నడూ లేని విధంగా 593 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించి చరిత్ర సృష్టించాడు. నందవరం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి 588 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించింది. మర్రిపాడు కేజీబీవీ విద్యార్థిని టి.మస్తానమ్మ మరియు నందవరం ఆదర్శ పాఠశాల చెందిన పి.వసిహ జి.వసుధ 584 మార్కులతో మండల తృతీయ స్థానం సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు 40 మంది కి గాను 40 మంది ఉత్తీర్ణత సాధించి నూటికి నూరు శాతం ఫలితాలతో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. నందవరం ఉన్నత పాఠశాల నందు 32 మంది గాను 31 మంది నందవరం మోడల్ స్కూల్ నందు 80 మందికి గాను 75 మంది టి.ఎన్.పేట ఉన్నత పాఠశాల నందు 34 మందికి గాను 31 మంది పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల నందు 30 మందికి గాను 27 మంది కదిరి నాయుడుపల్లి ఉన్నత పాఠశాల నందు 9 మందికి గాను 8 మంది పొంగూరు ఉన్నత పాఠశాల నందు 9మందికి గాను 8 మంది మర్రిపాడు ఉన్నత పాఠశాల నందు 30 మందికి గాను 25 మంది బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల నందు 22 మందికి గాను 18 మంది చుంచులూరు ఉన్నత పాఠశాల నందు 17 మంది కి గాను 14 మంది కంప సముద్రం ఉన్నత పాఠశాల నందు 12 మందికి గాను 9 మంది చిలకపాడు ఉన్నత పాఠశాల నందు 14 మందికి గాను 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ మర్రిపాడు మండలం మెరుగైన ఫలితాలు సాధించడం ఆనందదాయకమని భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే ఆశించిన ఫలితాలు సాధించలేని విద్యార్థులు నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించి ముందుకు సాగాలని సూచించారు.

# చారిత్రక పట్టణం కొండపల్లి అభివృద్ధికి కృషి

**కొండపల్లి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ధ్యేయం**

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**రూ.4.20 కోట్లతో గజరాజు చెరువు ఆధునికీకరణ**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** చారిత్రక పట్టణమైన కొండపల్లి అభివృద్ధికి మరో అడుగు పడింది. కొండపల్లి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రధాన ధ్యేయంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారు. కొండపల్లిలో గజరాజు చెరువు ఆధునికీకరణ పనులకు రూ. 4.20 కోట్ల నిధులను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నుంచి మంజూరు చేయించారు. దీంతో కొండపల్లి ప్రజలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లిలో రూ. 4.20 కోట్ల అంచనా వ్యయంతో గజరాజు చెరువు ఆధునికీకరణ పనులకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఉన్న అవకాశాలను అన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ నిధులు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ







**సంగం ఏప్రిల్ 30(వార్తా ప్రభా ప్రతినిధి)** సంగం మండలంలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అన్నారెడ్డిపాలెం జెడ్పీ హై స్కూల్‌కు చెందిన బి. కోటి నేహా శ్రీ 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. సంగం జెడ్పీ హై స్కూల్ విద్యార్థిని కుష్బూ కౌర్ 584 మార్కులతో ద్వితీయ స్థానం అదే పాఠశాలకు చెందిన వాసి వెంకట ప్రనీక్ష 581 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. టాప్ 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. ఫలితాల సందర్భంగా పలు పాఠశాలల్లో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. మండలంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 98గా నమోదైంది.

## 10 పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల బాలికల ప్రతిభ

**ఉత్తమ ఫలితాలు సాధించిన మూలపాడు విద్యార్థులు**







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** పదో తరగతి ఫలితాల్లో మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ భేరీ మోగించారు. 157 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 108 మంది (69 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 49 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఈ స్కూల్ విద్యార్థిని ఎన్.భవ్యరత్న 576 మార్కులతో ఇబ్రహీంపట్నం మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థిని ఎ.వెంకట తన్మయి 574 మార్కులతో ద్వితీయ స్థానంలో, మూలపాడు హైస్కూల్ విద్యార్థిని ఎస్.జశ్వంతి 572 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇదే పాఠశాల విద్యార్థిని పి.బేబీరాణి 568 మార్కులతో నాల్గవ ర్యాంకు సాధించింది. పది మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. గణితంలో కె.శివ నాగ అఖిల, సైన్స్ లో ఎస్.జశ్వంతి వందకు వంద మార్కులు సాధించారు. 63 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైనట్లు ప్రధానోపాధ్యాయుడు పి.డేవిడ్ రాక్ ఫెల్లర్ తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

**మంత్రి లోకేష్ స్ఫూర్తితో పాఠశాలల అభివృద్ధి**

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సకల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఏపీహెచ్ఎంఈఎల్ సంస్థ సీఎస్ఆర్ కింద మంజూరు చేసిన రూ. 22.50 లక్షల నిధులతో కొండపల్లి మున్సిపాలిటీలోని జెడ్పి బాలికోన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ (భోజన శాల) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారి స్ఫూర్తితో మైలవరం నియోజవర్గంలో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొండపల్లిలోని బాలికల హైస్కూలును, జి.కొండూరు మండలం కుంటముక్కలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమాల పేరిట నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. నేడు టెన్త్ ఫలితాలు విడుదల అవుతున్నాయని, విద్యార్థులు ఫలితాల్లో చాటాలని అభిలషించారు. గత ఏడాది నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో సత్తా చాటిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మైలవరంలో ప్రత్యేకంగా షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో భాగంగా బ్రేక్ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే నిర్వహించామన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, విద్యార్థుల మధ్య స్నేహపూర్వకమైన పోటీతత్వం ఉండాలన్నారు. తల్లిదండ్రులు పర్యవేక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో బోధించినప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, బ్యాగ్, బుక్స్ అన్నీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో వడగండ్ల వాన

**చల్లని గాలులతో సేద తీరిన సేద తీరిన జనం**

**పంటలకు నష్టం...? ముందస్తు అప్రమత్తలతో వర్షం తగ్గే అవకాశం**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో మొదలై భారీ వర్షం గా మారింది. పలుచోట్ల వడగండ్లు పడ్డాయి. కొద్దిరోజుల నుంచి ఎండలకు అల్లరిన ప్రజలు వర్షానికి సేద తీరారు. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయ్యాయి. అకాలముగా కురిసిన భారీ వర్షం దెబ్బకు పంటలకు నష్టం వాటిల్ల అవకాశముంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్థానిక తాసిల్దార్ రైతులను అకాల వర్షాలకు వచ్చే అవకాశం ఉందని ముందుగానే అప్రమత్తం చేయడంతో పంటను భద్రపరిచారు రైతులు. దీంతో నష్ట తగ్గే అవకాశం ఉంది.

## శ్రీ వేణుగోపాలుని సన్నిధిలో విశేష హోమాలు....



**గుడ్లవల్లేరు:ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి వార్షిక కళ్యాణోత్సవములను పురస్కరించుకుని గురువారం ఆలయ వంశపారంపర్య చైర్మన్ వల్లభనేని సీతారాం ఆధ్వర్యంలో స్వామివారి సన్నిధిలో విశేష హోమాలను వేద పండితులు డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ బందం నిర్వహించారు. భక్తులెల్లరూ విచ్చేసి ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# గాంధీ జనసంగం వద్ద విషాదం

## పైప్‌లైన్ పనుల్లో యువకుడు మృతి



**సంగం ఏప్రిల్ 30(వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని గాంధీజనసంగం వద్ద జరిగిన దుర్ఘటనలో నల్లబాయి సుధీర్ (20) అనే యువకుడు మృతి చెందాడు.వివరాల్లోకెళితే సుధీర్ గత ఏడాది నుంచి బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతానికి తాగునీటి సరఫరా కోసం జరుగుతున్న పైప్‌లైన్ పనుల్లో కూలీగా పనిచేస్తున్నాడు. గురువారం గాంధీజనసంగం సమీపంలో పనులు కొనసాగుతున్న సమయంలో ఏపీ 40 టీఖ 9695 నంబర్ గల ఎస్కార్ట్స్ హైడ్రా క్రేన్ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు సమాచారం. క్రేన్‌కు ముందుభాగంలో తాళ్లతో కట్టిన ఇనుప పైపులను గుంతల్లో అమర్చే క్రమంలో సుధీర్ క్రేన్ ముందు నిలబడి పైపులు సరిగా పడేలా సంకేతాలు ఇస్తున్నాడు. ఈ సమయంలో పైప్‌కు కట్టిన తాడు అతని కాళ్లకు చిక్కి కిందపడిపోయాడు.డ్రైవర్ గమనించకుండానే క్రేన్‌ను ముందుకు నడపడంతో వాహనం అతని మీదుగా వెళ్లి తీవ్ర గాయాలు అయ్యాయి.తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# రెండేళ్ళలో 222 మందికి రూ.2.27 కోట్ల సీఎంఆర్‌ఎఫ్

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత రెండేళ్ల కాలంలో కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 222 మందికి రూ.2,27,62,371ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలంలోని 18 మందికి తాజాగా రూ.9,16,110ల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు కాక వాటిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ రెండేళ్లలో 155 మందికి రూ.1.28 కోట్లు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రియంబర్స్మెంట్ చెక్కులు మంజూరు కాగా, 67 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి)ల రూపంలో రూ.99.27లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లికిత గౌడ్ అద్భుత ప్రతిభ

## 7వ తరగతి నుంచి నేరుగా 10వ తరగతి పాస్ గోల్డ్ మెడలిస్ట్‌గా గుర్తింపు



**సూరారం, ఏప్రిల్ 30, (వార్తాప్రభ)** : పట్టుదల ఉంటే వయస్సుతో నిమిత్తం లేకుండా ఏ రంగంలోనైనా రాణించవచ్చని సూరారం ప్రాంతానికి చెందిన ఎం. లికిత గౌడ్ నిరూపించింది. సూరారం నివాసి రవికుమార్ గౌడ్ కుమార్తె అయిన లికిత (15), అటు క్రీడల్లోనూ ఇటు చదువులోనూ అసాధారణ ప్రతిభ కనబరిచి అందరి మన్ననలు పొందుతోంది.

**ఈతలో గోల్డ్ మెడల్.. చదువులో 'టాప్'**లికిత గౌడ్ సాధించిన విజయాలు నిజంగా స్ఫూర్తిదాయకం

ఈతను ఒక సాధనగా మార్చుకున్న లిఖిత, స్టేట్ లెవల్ స్విమ్మింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా సీఎం కప్ గెలుచుకుని తన సత్తా చాటింది. ఏడవ తరగతి వరకు సాధారణంగా చదివిన ఈమె, ఆ తర్వాత నేరుగా పదవ తరగతి పరీక్షలు రాసి 458 మార్కులు సాధించడం విశేషం. ఈ అరుదైన ఘనతను చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఘనంగా సన్మానం** ఈ ప్రతిభను గుర్తించిన సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్, లికిత గౌడ్‌ను సగౌరవంగా సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన స్టేట్‌మెంట్ చూసి స్ఫూర్తి పొంది ఈత నేర్చుకుని, ఈ స్థాయికి ఎదిగిన లికిత ను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. చదువుకు వయస్సు అడ్డంకి కాదని. అంకితభావంతో చదివితే ఏదైనా సాధించవచ్చని. 7వ తరగతి నుంచి డైరెక్ట్ టెన్త్ పాస్ అవ్వడం హర్షించదగ్గ విషయమని. లికిత కు అండగా నిలిచిన దీక్ష స్కూల్ యాజమాన్యానికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఈత నేర్చుకోవాలని, చదువులోనూ ఇలాగే రాణించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల పై ఉక్కు పాదం

**- కొండపల్లి కౌన్సిల్ సమావేశం తీర్మానం**

**-మున్సిపాలిటీకి ఆదాయం పెంచే మార్గాలు చూడాలి- వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలో ప్రభుత్వ స్థలాల కబ్జా, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని కౌన్సిల్ తీర్మానం చేసింది. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన గురువారం జరిగింది. పట్టణంలో రోజురోజుకూ ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, అలాగే అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని, వాటిని తొలగించి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు, కౌన్సిలర్లు అమ్మాజీ, ఉప్పతల గోపాలరావు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీకి ఆదాయం పెంచే మార్గాన్ని చూడాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు కోరారు. పట్టణంలో హోర్డింగుల నుంచి ఎంత పన్ను వసూలు చేస్తున్నారని మూడు సమావేశాల నుంచి ప్రశ్నిస్తున్నా సరైన సమాధానం రావడం లేదని కో - ఆప్షన్ సభ్యుడు యర్రంశెట్టి నాని అన్నారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా చైర్మన్ చిట్టిబాబు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హోర్డింగ్ నిర్వాహకులు ఎంత పన్ను చెల్లిస్తున్నారో ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రమవుతుందని కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, పట్టణ ప్రజలకు అదనంగా తాగునీరు సరఫరా చేయనున్నామని చైర్మన్ చిట్టిబాబు వివరించారు. అలాగే బోర్లకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. కొండపల్లి జగనన్న కాలనీలో సామాజిక స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు కోరారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# ప్రతిభకు ఎప్పుడు ప్రోత్సాహంగా ఉంటుంది

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఈనెల 18, 19, 20 తేదీలలో నిర్వహించిన కొండపల్లి బొమ్మల పండుగ కార్యక్రమంలో క్రాంతి హై స్కూల్ విద్యార్థులు మూడు రోజుల పాటు జానపద సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు మెచ్చిన మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆనాడు వేదికపై 15,000 రూపాయలు విద్యార్థులకు పారితోషికం ప్రకటించారు. ఆ నగదుతో తయారుచేయించిన జ్ఞాపికలను బుధవారం విద్యార్థులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువులోనే కాక అన్ని రంగాలలో ముందు ఉంచడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ ప్రదర్శనలలో పాల్గొన్న 97 మంది విద్యార్థులకు మరియు ప్రోత్సహించిన 15 మంది ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్ అమ్మాజీ ఎమ్మెల్యేకు సత్కరించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అక్కల గాంధీ, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చుట్టుకుదురు వాసు, బాలాజీ గారు, టీడీపీ నాయకులు మెల్లెంపూడి శ్రీనివాసరావు, అఫ్సర్,కుమ్మరి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

# శాంతినగర్ వక్ఫ్ భూమి సమస్య పరిష్కారానికి చర్యలు

## శాంతినగర్ వాసులకు ఎమ్మెల్యే వసంత హామీ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):**దీర్ఘకాలికంగా ఉన్న శాంతినగర్ వక్ఫ్ భూమిలో నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని శాంతినగర్ వాసులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. గురువారం కొండపల్లి శాంతినగర్ వాసులు స్థానిక నాయకులు కొత్తపల్లి ప్రకాష్, వెంకట్రావు,జువ్వా రాంబాబు లతో కలిసి ఎమ్మెల్యేను కలిశారు. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యకు అల్తాఫ్ బాబాతో వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారూక్ తో మాట్లాడి అందరి సహకారంతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. త్వరలోనే దీనిపై పరిష్కారం దిశగా సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహ(న్రా)వు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకొదురు శ్రీను, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అఫ్సర్ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు

# జవహర్ నగర్‌లో... ఘనంగా 140వ మేడే ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా అరుణోదయ విమలక్క.



**జవహర్ నగర్ ఏప్రిల్ 30: (వార్తా ప్రభ)** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మే 1వ తేదీ శుక్రవారం జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని జవహర్ నగర్ భవననిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ తెలిపారు . మేడే ఉత్సవ కార్యక్రమాలను ఉదయం 8:00 గంటలకు స్థానిక వి ఆర్ వో ఆఫీస్ ఎదురుగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, ప్రముఖ ప్రజా నాయకులు, కళాకారులు ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొంటారని తెలిపారు.జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల హక్కుల కోసం భారీ సభ మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను చర్చిస్తామని తెలిపారు 1. లేబర్ అడ్డా స్థలం: కార్మికులు వేచి ఉండటానికి శాశ్వత అడ్డా స్థలం కేటాయింపు. 2. కూలీ రేట్లు:ప్రస్తుత ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల కూలీ రేట్ల సవరణ. 3.కార్మిక హక్కులు: ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు భద్రతపై అవగాహన.కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలి. ఈ మేడే వేడుకలకు, ర్యాలీకి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ ఒక ప్రకటనలోతెలిపారు.

# స్మాల్ పత్రికలకు స్వర్ణలత సహకారాన్ని మరువలేం

## -పదవీ విరమణ సభలో కొనియాడిన ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్






**విజయవాడ ,ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎంప్యానల్డ్ పత్రికలతో పాటు, పలు స్మాల్ పత్రికలకు సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరులేమని ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .సత్యనారాయణ కొనియాడారు.స్వర్ణలతతో పాటు,డిప్యూటీ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ హరిబాబు పదవి విరమణ సందర్భంగా విజయవాడలోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన వీడ్కోలు సభలో వారిని అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార శాఖ మీడియాలో అంతర్భాగమని సమాచార శాఖ లేదా మీడియా తగిన రీతిలో సామాజిక బాధ్యత నెరవేర్చకపోతే సమాజంలో అంధకారం నెలకొంటుందని పేర్కొన్నారు. సమాచార శాఖ ఇతర శాఖల కంటే అత్యంత ప్రధానమైనది తెలిపారు .ఆ శాఖకు అడిషనల్ డైరెక్టర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన స్వర్ణలత ఎంతో నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చారని పేర్కొన్నారు. ఎంప్యానల్డ్ పత్రికలకు 20 సంవత్సరాలుగా ఎన్నడూ లేనివిధంగా ఆమె ఎంతో సహకరించి వాటి అభివృద్ధికి మార్గం వేశారని పేర్కొన్నారు. గతంలో జాయిన్ డైరెక్టర్ గా పనిచేసిన కస్తూరిబాయితో పాటు పలువురు అధికారుల ఎంతో సహకరించారని తెలిపారు .రాత్రి సమయంలో యాడ్ కోసం స్వర్ణలతతో మాట్లాడినా తగు రీతిలో సానుకూలంగా స్పందించే వారని చెప్పారు. పలు నాన్ ఎంప్యానల్డ్ దినపత్రికలకు ఎంప్యనల్మెంట్ మెంట్ చేయటంతో పాటు, ప్రస్తుతం మరికొన్ని పత్రికలను చేయటానికి నిర్ణయించటం వెనుక స్వర్ణలత,మరికొంత మంది అధికార్ల సహకారం ఉందన్నారు . ప్రెస్ అక్రిడేషన్ల జారీకి ఆటంకంగా ఉన్న జీఎస్టీ ,ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ నిబంధనలను తొలగించడం వల్ల స్థానిక పత్రికలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. జర్నలిస్టులకు అనేక రకాలుగా సహకారం అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు, సన్ ఫ్లవర్ న్యూస్ పత్రిక ఎడిటర్ పున్నమి రాజు, సీనియర్ జర్నలిస్టులు ఎస్. జయ ప్రతాపరెడ్డి,గౌస్,యు. రామకృష్ణ, ఎస్. శ్రీనివాసులు,పి.వర కిశోర్, ప్రభాకరరావు, బ్రహ్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై మరో వాటర్ ప్లాంట్: ఐదవ ప్లాంట్‌ను ప్రారంభించిన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం డీవీస్ లేబొరేటరీస్ (హైదరాబాద్) వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన మంచినీటి ప్లాంట్‌ను దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పాలకమండలి సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు.కనకదుర్గా నగర్‌లో సుమారు రూ. 15 లక్షల వ్యయంతో ఈ 5వ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గత ఆరు నెలల కాలంలోనే డీవీస్ లేబొరేటరీస్ వారు 1. దుర్గాఘాట్, 2. టోల్‌గేట్, 3. కొత్త యాగశాల, 4. శివాలయం వద్ద నాలుగు ప్లాంట్‌లను ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. తాజాగా ప్రారంభించిన ప్లాంట్‌తో కలిపి మొత్తం రూ. 70 లక్షల వ్యయంతో ఐదు ప్లాంట్‌లను భక్తుల సేవలో ఉంచినట్లు చైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఈవో , పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సి.వి. రెడ్డి ఛారిటీస్ వద్ద కూడా మరో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ట్రస్ట్ బోర్డు తీర్మానం ఆమోదించిందని, అందుకు సంబంధించిన అనుమతులు కోరడం జరిగిందని వెల్లడించారు.సామాజిక బాధ్యతతో భక్తుల సౌకర్యం కోసం ఈ ప్లాంట్‌లను విరాళంగా అందజేసిన డీవీస్ లేబొరేటరీస్ యాజమాన్యాన్ని చైర్మన్ ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈ ఓ) వీకే శీనా నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీవీస్ మేనేజర్ శ్రీనివాస్ , ఆలయ అధికారులు మరియు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# 10 పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల బాలికల ప్రతిభ

## ఉత్తమ ఫలితాలు సాధించిన మూలపాడు విద్యార్థులు







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** పదో తరగతి ఫలితాల్లో మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ భేరీ మోగించారు. 157 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 108 మంది (69 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 49 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఈ స్కూల్ విద్యార్థిని ఎన్.భవ్యరత్న 576 మార్కులతో ఇబ్రహీంపట్నం మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థిని ఎ.వెంకట తన్మయి 574 మార్కులతో ద్వితీయ స్థానంలో, మూలపాడు హైస్కూల్ విద్యార్థిని ఎస్.జశ్వంతి 572 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇదే పాఠశాల విద్యార్థిని పి.బేబీరాణి 568 మార్కులతో నాల్గవ ర్యాంకు సాధించింది. పది మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. గణితంలో కె.శివ నాగ అఖిల, సైన్స్ లో ఎస్.జశ్వంతి వందకు వంద మార్కులు సాధించారు. 63 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైనట్లు ప్రధానోపాధ్యాయుడు పి.డేవిడ్ రాక్ ఫెల్లర్ తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అందచేత.




**.విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ చిట్టినగర్ 46 వ డివిజన్ కు చెందిన మానేపల్లి కిషోర్ బాబు రోడ్డు ప్రమాదంలో కాలికి గాయం అయింది. అతనికి సర్జరీ నిమిత్తం 3,63,600/- రూపాయలు ఖర్చు అవుతుందన వైద్యులు తెలిపారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు. వైద్యానికి అయ్యే ఖర్చు సహాయం చేయాలంటూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సీయం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాశారు. దీనికి సంబంధించిన ఎల్వోసీ ను గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో రోగి బంధువులకు అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, 46 డివిజన్ టిడిపి నాయకులు గుర్రం కొండ46వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పోతినేటి లోకేష్, 46 వ డివిజన్ టిడిపి నాయకులు ధనాల శ్రీనివాసరావు, షేక్ అక్షత్ , సుజనా మిత్ర లు పాల్గొన్నారు.

# రాయ్ సెంటర్ నిర్మాణానికి భుమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి).** గురువారం రోజు గ్రామీణ మండలం,చించుఘాట్ గ్రామ పంచాయతీ పరిధిలో రాయ్ సెంటర్ గిరిజన భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాయ్ సెంటర్లు గిరిజన యువతకు సాంకేతిక,నైపుణ్య అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

# జనగణన 2027 స్వీయ నమోదు ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ

**● మే 1 నుండి మే 31 వరకు జనగణన ప్రక్రియ కొనసాగుతుంది: ఎమ్మెల్యే యార్లగడ్డ ● దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనగణనే బలమైన పునాది ● ప్రతి ఇంటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి : యార్లగడ్డ ● ప్రజలందరూ జనగణనను విజయవంతం చేయాలని పిలుపు**



**గన్నవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** దేశాభివృద్ధిలో కీలకమైన జనగణన ప్రక్రియకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. జనగణన 2027లో భాగంగా ప్రభుత్వం కల్పించిన స్వీయ నమోదు అవకాశాన్ని ఆయన స్వయంగా వినియోగించుకున్నారు. విజయవాడ ఎమ్మెల్యే కార్యాలయంలో తహసీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తన కుటుంబ వివరాలను జనగణన పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వీయ నమోదు ప్రక్రియలోని ప్రాముఖ్యతను, వివరాలను నమోదు చేసే విధానాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం సత్కరించి, సెన్సెస్ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగణన అనేది కేవలం జనాభా లెక్కల సేకరణ మాత్రమే కాదని, రాబోయే కాలానికి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించడానికి ఇది ఒక బలమైన పునాది అని అన్నారు. మే1 నుండి ప్రారంభమై మే 31వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రక్రియలో భాగంగా, ప్రభుత్వ అధికారులు, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికీ వచ్చి వివరాలను సేకరిస్తారని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించే అధికారులకు ప్రజలు ఎటువంటి భయం, సంకోచం లేకుండా సరైన సమాచారాన్ని అందించి, ఈ జాతీయ కార్యసాధనలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గన్నవరం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు.

# పది ఫలితాల్లో ఆదిత్య విద్యార్థులు విజయ దుందుభి

● అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమం 598









**అమలాపురం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ఆదిత్య స్కూల్ పదవతరగతి విజయ దుందుభి మోగించింది. గురువారం విడుదలైన పదవతరగతి పరీక్షా ఫలితాలలో ఆదిత్య స్కూల్ కామనగరువు విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆదిత్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి .ఎస్ . వీ . ఎస్ చలపతిరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ లు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పడవల శశి మేఘన అనే విద్యార్థిని 600 మార్కులకుగాను అత్యధికంగా 598 మార్కులు సాధించి డా. బి .ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకొని జిల్లాకే తలమానికంగా నిలిచిందన్నారు. అలాగే నిమ్మకాయల సాయి సంజన 597 మార్కులతోను జిల్లాలో ద్వితీయ స్థానంలో మరియు రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించిందని, అంతేకాకుండా ఆదిత్య విద్యార్థులు నెల్లి గీత్ కుమార్ 596 , తిరుమనాథం కుమార్ భాస్కర్ 596, మట్టపర్తి నవ్య హారిక 593, జనిపల్లి దీపిక 592, దేవబత్తుల వినీల్ 592, కంచిపల్లి చైతన్య వీర లక్ష్మి 591, మేడిచర్ల శశి 590 మార్కుల తో విజయకేతనం ఎగురవేశారు. 147 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరు కాగా అందరూ 576 మార్కులు 46 , 546 మార్కులు పైబడి 56 మంది, 516 మార్కులు పైబడి 22 మంది, 486 మార్కులు పైబడి 14 మంది, 400 మార్కులు పైబడి 11 మందికి అత్యధిక మార్కులు సాధించారు. ఈసందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్ . శేషారెడ్డి , డైరెక్టర్ ఎన్ . శృతి రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థులందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ ఎన్ . కృష్ణ దీపక్ రెడ్డి మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరినీ ప్రశంసించి ప్రతేకంగా ఈమార్కులను సాధించేందుకు ఉపాధ్యాయులను ప్రశంసించారు.

# జి.కొండూరు మండలంలో టెన్త్ ఉత్తీర్ణత 78.79 శాతం

- **మండలంలో 396 మంది పరీక్షకు హాజరు కాగా ఉత్తీర్ణులైన వారు 312 మంది**
- **86.59 శాతంతో మొదటి స్థానంలో నిలిచిన కుంటముక్కల గురుకుల బాలికల పాఠశాల**
- **64 శాతంతో ఆఖరి స్థానంలో నిలిచిన చెవుటూరు జడ్పీ పాఠశాల**
- **581 మార్కులతో మండలం ఫస్ట్ సాధించిన నిమ్మకూరు ప్రదీప్(చెవుటూరు జెడ్పి స్కూల్ )**


ఎల్.శశి తేజస్విని (572/600)


నిమ్మకూరు ప్రదీప్ (581/600)


బి.ఉష కిరణ్మయి (576/600)

**జి.కొండూరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 78.79 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కుంటముక్కల గురుకుల బాలికల పాఠశాల, 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 396 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరవ్వగా వీరిలో 312 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా మిగిలిన 84 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 81.16 శాతం, వెలగలేరు 81.43 శాతం, కవులూరు 74 శాతం, గంగినేనిపాలెం 75 శాతం, కోడూరు 80.56 శాతం,చెవుటూరు 64శాతం, కట్టుబడిపాలెం 66.67 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.దీంతో మండలంలో పదో తరగతి ఉత్తీర్ణశాతం గతేడాది తో పోలిస్తే ఈ ఏడాది కొద్దిగా పరవాలేదు అనిపించింది.జెడ్పి పాఠశాలలకు సంబంధించి చెవుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నిమ్మకూరు ప్రదీప్ 581 మార్కులు సాధించి మండలం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా,కుంటముక్కల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని బి.ఉష కిరణ్మయి 576 మార్కులు సాధించి మండలం ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.అలాగే కట్టుబడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఎల్. శశి తేజస్విని 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది.

# గో సంరక్షణలో విస్సన్నపేట మండల అధికారులు



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో యజమానుల ఆధీనంలో లేని గోవులను గ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో అదుపులో ఉంచేందుకు ప్రత్యేక అధికారి( ఎంపీడీవో) చిన్నరాట్నాలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎస్ఐ అర్జున రాజు సంయుక్త కార్యాచరణలో భాగంగా గత వారం రోజులుగా రోడ్లపై రద్దీకి కారణం అవుతున్న గోవులను గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక ప్రదేశంలో వారి స్వీయ రక్షణలో సమయానికి మేత త్రాగునీరు అందిస్తూ అదుపులో తీసుకోవడం జరుగుతుంది. కొందరు యజమానులు తగు హామీ ఇస్తూ వాటిని తమ స్వీయ రక్షణలో ఉంచుకునేందుకు తీసుకొని వెళుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది . పక్క మండలం నుండి మాత్రమే కాకుండా పక్క రాష్ట్రాల నుండి సైతం ఆవులను తీసుకువచ్చి కొందరు యజమానులు స్థానికంగా వదిలి వెళ్ళటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. పెట్టుబడి పెట్టకుండా ఆవులు పెంచాలని దురాశతో ఉన్నవారు వాటి ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో కొన్ని ఆవులు డెలివరీ సమయంలోను మరికొన్ని ప్రమాదాల బారిన పడి మృతి చెందడం జరిగింది. అధికారులు తీసుకున్న కేర్ వలన సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సౌమ్య

- **గ్రామస్థులతో మమేకమై వైద్య సేవలపై ఆరా**
- **శంకర్ ఐ హాస్పిటల్ సేవలకు ప్రశంసలు**



**నందిగామ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో గురువారం ఆర్.సి.యం చర్చి ఆవరణలో శంకర్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య శిబిరంలో చికిత్స పొందుతున్న గ్రామస్థులను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణులైన వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.అదేవిధంగా, అవసరమైన వారికి మెరుగైన చికిత్స అందేలా అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాలల్లో విశ్వవిజ్ఞాన్ అత్యుద్భుత విజయం

– ప్రైవేటు పాఠశాలల్లో టౌన్ ఫస్ట్ మహమ్మద్ ఇంతియాజ్(592/600)




**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గురువారం విడుదలైన ఎస్ఎస్‌సి మార్చి –2026 పబ్లిక్ పరీక్షలలో విశ్వవిజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు అచంచల అత్యుద్భుత విజయాలను సాధించారు. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో టౌన్ ఫస్ట్‌గా 600 మార్కులకు గాను 592 మార్కులతో మహమ్మద్ ఇంతియాజ్ మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. 590/600 మార్కులతో చిట్టూరి నాగ మానస ద్వితీయ స్థానము, ఎన్ ఆనంద్ బాబు 587/600 మార్కులతో తృతీయ స్థానము, వల్లూరి మీనాక్షి 590/600 మార్కులు, పి.సంతోష్ 585/600 మార్కులు, జి. దుర్గా శ్యాం కుమార్ 583/600 మార్కులు, కె. దేవిశ్రీ 582/600 మార్కులు, డి జయ సూర్య 581/600 మార్కులతో ఘన విజయాన్ని సాధించారు. హాజరైన విద్యార్థులలో సగం మంది పైగా 27 మంది విద్యార్థులు 500 మార్కులను అధిగమించినారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు, కరస్పాండెంట్ ఎస్ భారతీ లు అభినందించారు.

# 10 ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు


MATLA YUVA CHANDRAREDDY-598 | DADIGA DHINESH - 596 | GAJULA CHANDANA SREE ROYAL - 596

**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గురువారం విడుదల చేసిన పది పరీక్షాఫలితాల్లో 598/600 మార్కులు సాధించిన మట్ల యువచంద్ర రెడ్డి, 596/600 మార్కులు సాధించిన దడిగ దినేష్ మరియు గాజుల చందన శ్రీ రాయల్‌లను పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని పాఠశాల ఆవరణలో విజయం సాధించిన విద్యార్థులను ఆయన అబినందించారు. పాఠశాలలో మొత్తం 893 మంది విద్యార్థులు హాజరు కాగ 100 శాతం విజయాన్ని పాఠశాల సాధించింది. పాఠశాలలో అత్యధికంగా 590 మార్కులకు పైన 73 మంది, 580 మార్కులకు పైన 347 మంది, 570 మార్కులకు పైన 569 మంది, 560 మార్కులకు పైన 681 మంది, 550 మార్కులకు పైన 741 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పదో తరగతి ఫలితాల్లో ఆదిత్య ప్రభంజనం

● **598 మార్కులతో ఇద్దరు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు**



**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఆదిత్య విద్యా సంస్థల పదో తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.598 మార్కులతో రాష్ట్ర స్థాయిలో విద్యార్థినీలు రెండో ర్యాంకులు సాధించారు.ఆదిత్య విద్యాసంస్థల పదవ తరగతి చదువుతున్న కె. నిషిత మహాలక్ష్మి, పడవల శశి మేఘనలు ఈ ప్రతిభను దక్కించుకున్నారు. గురువారం కాకినాడ శ్రీనగర్ ఆదిత్య విద్యాసంస్థలో సంస్థ డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డి పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తమ పాఠశాల నుంచి 1480 పరీక్షలకు హాజరయ్యారని వారిలో 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 89 మందికి విద్యార్థులకు 590 పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. 826 మంది 550పైగా మార్కులు, 1213 మంది 500పైగా మార్కులు సాధించినట్లు ఆమె చెప్పారు. తెలుగులో 180 మంది, లెక్కలులో 272 మంది, సైన్స్లో 138 మంది, సోషల్లో 180 మంది విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులు సాధించినట్లు ఆమె చెప్పారు.ఆదిత్య విద్యాసంస్థల ఫలితాలలో విద్యార్థుల ఉత్తీర్ణతకు ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయులను శృతి రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో కో–ఆర్డినేటర్ వి.రాజేష్, శ్రీనగర్ బ్రాంచి ప్రిన్సిపల్ టి రమేష్, పిఠాపురం ప్రిన్సిపల్ విజయ సారథి, ఐఐటి ప్రిన్సిపల్ మొయినా తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో వికాస్ రెయిన్బో విజయం




**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పదో తరగతి ఫలితాలో విజయం సాధించిన వికాస్ రెయిన్బో స్కూల్ పిల్లలను మరియు యాజమాన్యాన్ని బిజెపి పట్టణాధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ (ఆర్కె) అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు మంచి విద్యను అందిస్తున్న వికాస రెయిన్బో స్కూల్లో ఎస్ఎస్‌సి పరీక్ష విజయం సాధించిన చిన్నారులను అభినందించారు. ఇలాంటి విజయాలను సాధించాలని గుడివాడ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వికాస్ రెయిన్బో స్కూల్ యాజమాన్యానికి, సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ రెయిన్బో స్కూల్ అధినేత పుట్టి రామచంద్రశేఖర్, మరియు విద్యార్థి, విద్యార్థినిలు, స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో విద్యాలయ విజయకేతనం



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గుడివాడ విద్యాలయ పబ్లిక్ స్కూల్ మరొకసారి తన సత్తా చాటింది. విద్యాలయ విద్యార్థిని రాజా వినీల 591/600 మార్కులతో స్కూల్ టాపర్గా నిలిచింది. రాజబోయిన పూర్ణ బిందు 590/600 మార్కులు తో ద్వితీయ స్థానం బోడి పావని 588/600 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు 100% ఉత్తీర్ణత, 500 మార్కులు పైబడి 51 మంది, 550 మార్కులు పైబడి 36 మంది విద్యార్థులతో ఈ సంవత్సరం కూడా తన సత్తా చాటింది. సత్తా చాటిన విద్యార్థినీ విద్యార్థులను విద్యాలయ స్కూల్ ప్రిన్సిపల్ బొప్పన విజయభాస్కర్, శాంతి ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# హిందీ సబ్జెక్టులో 100 శాతం ఉత్తీర్ణత

**- రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్ డాక్టర్ మొర్రి.పిచ్చయ్య**



**మార్కాపురం, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మార్కాపురం జిల్లా కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లినగరంలో హిందీ ఉపాధ్యాయులుగా డాక్టర్ మొర్రి.పిచ్చయ్య పనిచేస్తున్నారు. ఈరోజు విడుదల చేసిన 10.వ తరగతి పరీక్ష ఫలితాలల్లో తాను బోధిస్తున్న హిందీ పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారని ఆనందాన్ని వ్యక్తపరిచారు. తన 20 సంవత్సరాల సర్వీస్ లో ప్రతి సంవత్సరం తన హిందీ సబ్జెక్టులో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన విధానం ఉంటుందని తెలియజేశారు. బ్లూ ప్రింట్ ఆధారంగా తాను ప్రత్యేక పరీక్షలను విద్యార్థులకు తరచుగా నిర్వహించడం, మెలకువలను తెలియజేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు పాఠశాల హెడ్మాస్టర్ మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

– డా.మాగంటి



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** వేసవిలో రక్తదానం చేయడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుందనే అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని డాక్టర్ మాగంటి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ఏపీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ వేడుకలు బ్లడ్ బ్యాంక్ నిర్వాసికులు డాక్టర్ సుందరయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ ప్రారంభించి, రక్తదానం చేశారు. రక్త నిల్వలు భారీ స్థాయిలో తరిగిపోతున్న నేపథ్యంలో యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవించే అవకాశం ఉందని డాక్టర్ మాగంటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు పొట్లూరి వంశి, పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్, ఏపీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు కె.సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జలధారతో అందరికీ మేలు..






**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** జలధార పథకంతో జాతీయ ఉపాధి కూలీలతో పాటు ప్రజలకు మంచినీటిని అందించేందుకు దోహదపడుతుందని ఎంపీడీఓ ఇమ్రాన్ అన్నారు. మండలంలోని చంద్రాల గ్రామంలో చేపడుతున్న జలధార పథకం కింద చెరువు తవ్వకం పనులను ఆయన గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలను సందర్శించి, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. మంచినీటి చెరువులలో చెత్త వంటివి లేకుండా నీటిని శుభ్రంగా ఉంచి వాటర్ ట్యాంకల్లో క్లోరినేషన్ తప్పకుండ వాడాలని సూచించారు. గ్రామ పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. గ్రామ కార్యదర్శి సుధారాణి, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ సెకండ్ ర్యాంక్ విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందనలు..



**కృత్తివెన్ను,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గురువారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థిని మాట్లం గ్రామానికి చెందిన అర్ధాని లలిత కుమారిని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యేకంగా శాలువాతో పుష్ప గుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెయింట్ జాన్స్ పూర్వవిద్యార్థిగా గత స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ స్కూల్ డైరెక్టర్ సాబు జాన్, హెడ్ మిస్టరీస్ ఝాన్సీ సాబు మరియు విద్యార్థిని తండ్రి పాండురంగారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు....

## పదవీ విరమణ చేసిన వీర శంకర్రావుకు ఘన సన్మానం...



**కృత్తివెన్ను,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నీలిపూడి ప్రధానోపాధ్యాయులు బిరుదుగడ్డ వీర శంకర్రావు గత 27 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేసిగురువారం పదవీ విరమణ పొంది యున్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభ లో మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ అన్వర్ జానీ ఎస్ కె డీ వి ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్ లు గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొని పాఠశాల అభివృద్ధి కొరకు శంకర్రావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. శంకర్రావు అంకిత భావం తో పనిచేశారని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని తల్లిదండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉండి పురుషోత్తం సానా రామకృష్ణ సైకం ఆదినారాయణ వి నాగ మల్లీశ్వరి వీరకుమారి మహమ్మద్ మునవర్, వి నాగరాజు అరుణ కుమారి నాగలక్ష్మి డీ ప్రకాషరావు యు శ్రీనివాస్ కె శ్రీనివాస్ శంకర్రావు బంధువులు స్నేహితులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అలసట, ఆయాసం వృద్ధాప్య సమస్యలుగా అలక్ష్యం చేయవద్దు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** నగరంలో తక్కువ కోతతో చేసే అధునాతన గుండె శస్త్రచికిత్సలు గణనీయంగా పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే 34 శాతం వృద్ధి నమోదైంది.ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో కనిపించే అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యకు ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టావర్) విధానం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏటా 350 నుంచి 400 వరకు టావర్ సర్జరీలు నిర్వహిస్తున్నారు. ఆయాసం,అలసట,ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను వృద్ధాప్య సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని వైద్యులు హెచ్చరించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల కృషితో గతంలో ప్రమాదకరంగా భావించిన రోగులకు కూడా టావర్ విధానం ద్వారా సురక్షితంగా చికిత్స అందిస్తూ త్వరగా కోలుకునేలా చేస్తున్నట్లు తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ విద్యార్థిని అల్వీన్ కు స్టేట్ సెకండ్ ర్యాంక్






**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పది పరీక్ష ఫలితాల్లో హనుమాన్ జంక్షన్ నెహ్రూనగర్ కు చెందిన లేటు మిర్జావలి ( స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ) చిన్న కుమారుడు సాదిక్ భాషా కుమార్తె అల్విన్ గురువారం విధ్యాశాఖా మంత్రి లోకేష్ విడుదల చేసిన పది ఫలితాల్లో తన సత్తా చాటి 600/598 మార్కులు సాధించి స్టేట్ లో రెండో స్థానం సాధించింది, అల్విన్ విజయవాడ శ్రీ చైతన్య లో చదువుకుంటుంది. సామాన్య కుటుంబానికి చెందిన అల్విన్ డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యంగా చెబుతుంది. హనుమాన్ జంక్షన్ కు చెందిన పలువురు అల్విన్ తండ్రి ఇకో తేజస్ ఏరియా సేల్స్ మేనేజర్ గా పనిచేస్తున్నారు,తల్లి ప్రభుత్వ హైస్కూల్ టీచర్ గా పని చేస్తున్నారు,విజేత అయిన ఆల్విన్ ను పలువురు అభినందిస్తున్నారు.

# మైలవరం ప్రభుత్వ స్కూల్స్ లో టెన్త్ ఉత్తీర్ణత 76 శాతం

- మండలంలో 468 మంది పరీక్షకు హాజరు కాగా ఉత్తీర్ణులైన వారు 356 మంది
- ఏ ఒక్క స్కూల్లోనూ సెంట్ పెర్సెంట్ రానివైనం
- 95.45 శాతంతో మొదటి స్థానంలో నిలిచిన కె.చంద్రగూడెం జెడ్పి పాఠశాల
- 42.86 శాతంతో ఆఖరి స్థానంలో నిలిచిన మైలవరం గవర్నమెంట్ ఉన్నత పాఠశాల
- 591 మార్కులతో మండలం ఫస్ట్ సాధించిన జి. సాత్విక(మైలవరం జెడ్పి బాలికల పాఠశాల)







**మైలవరం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 76.07 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండలంలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కలిపి మొత్తం 468 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా వీరిలో 356 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చిలుకూరివారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90.82 శాతం, కె.చంద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 95.45శాతం, మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) 51.79శాతం, మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) 88.33 శాతం, మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 42.86 శాతం, వెల్వడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 66.04, చంద్రాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 70.59 శాతం ,పొందుగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 61.54 శాతం,ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 87.50 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**శభాష్ సాత్విక ....!..** మైలవరం ఎం బి ఎం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల(హైస్కూల్ ప్లస్)కు చెందిన జి. సాత్విక 591 మార్కులు సాధించి మైలవరం మండలం ప్రథమ స్థానం కైవసం చేసుకొని శభాష్ అనిపించుకుంది. అలాగే ఇదే పాఠశాలకు చెందిన షేక్.గుల్షన్ ఆరా 583 మార్కులు సాధించి మండలం ద్వితీయ స్థానం దక్కించుకుంది.

**ప్రభుత్వ హైస్కూల్, మైలవరం బాలుర హైస్కూల్ లలో దారుణమైన ఫలితాలు:** మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,అలాగే మైలవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టెన్త్ ఫలితాలు దారుణంగా వచ్చాయి.మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 49 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరు కాగా కేవలం 21 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.అలాగే మైలవరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులు పరీక్ష రాయగా కేవలం 29 మంది మాత్రమే ఉత్తీర్ణుల య్యారు.ఈ ఫలితాలు చూస్తేనే అర్థమవుతుంది ఈ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఏ మేరకు అందిస్తున్నారో అని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు.

# కోనసీమ కేర్ హాస్పిటల్‌లో విజయవంతమైన శస్త్రచికిత్స

### -పేషెంట్ ప్రాణాపాయం తప్పించడంతో వైద్యులపై ప్రశంసలు



**అమలాపురం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టర్ ఆఫీసు సమీపంలో ఉన్న కోనసీమ కేర్ హాస్పిటల్‌లో వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. గన్నవరం గ్రామానికి చెందిన పి. సత్యనారాయణ (50) తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ హాస్పిటల్‌ను ఆశ్రయించగా, వైద్యుల సమయోచిత నిర్ణయంతో అతని ప్రాణాపాయం తప్పింది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, సత్యనారాయణకు కొన్ని రోజులుగా కడుపులో తీవ్రమైన నొప్పి ఉండటంతో కుటుంబ సభ్యులు వెంటనే కోనసీమ కేర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ డాక్టర్ కారం రవితేజ ఆయనను పరిశీలించి, సమస్య తీవ్రతను అంచనా వేయడానికి స్కానింగ్ చేయించాలని సూచించారు. సాయంత్రం నిర్వహించిన స్కానింగ్ పరీక్షలో పొట్టలోని ప్రేగులు ముడుచుకుపోయినట్లు గుర్తించారు. ఈ పరిస్థితి ప్రమాదకరంగా మారే అవకాశం ఉండటంతో వెంటనే శస్త్రచికిత్స అవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు వివరించారు. వారి సమ్మతితో ఈనెల 29న వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. ఆపరేషన్ సమయంలో ప్రేగులో ముళ్లు గుచ్చుకుని ఉండటం వైద్యులను ఆశ్చర్యానికి గురి చేసింది. అది ప్రేగు ముడుచుకు పోవడానికి కారణమని నిర్ధారించి సుమారు 5 సెంటీమీటర్ల మేరకు జాగ్రత్తగా తొలగించారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యిందని, ప్రస్తుతం పేషెంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. సత్యనారాయణ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, త్వరలో పూర్తిగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనతో కోనసీమ కేర్ హాస్పిటల్ వైద్యులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను ఎలా కాపాడవచ్చో ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

# దళిత స్మశానవాటిక రూపురేఖలు మార్చిన 'దొడ్ల వినయ్'....





**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాజకీయాలంటే కేవలం విమర్శలే కాదు, ప్రజా సేవ అని నిరూపిస్తున్నారు జనసేన పార్టీ పెనుగంచిప్రోలు మండల ప్రధాన కార్యదర్శి దొడ్ల వినయ్.పెనుగంచి ప్రోలు పడమర బజారు లో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై, ముళ్ల పొదలతో అడవిని తలపిస్తున్న దళిత స్మశానవాటికను చూసి చలించిన ఆయన, తనదైన శైలిలో చొరవ చూపి దాన్ని అద్దంలా తీర్చిదిద్దారు.

**అధికారులను సమన్వయం చేస్తూ.. క్షేత్రస్థాయిలో పోరాటం:** స్మశానవాటిక దుస్థితిపై స్థానికుల నుంచి వచ్చిన విన్నపాలకు వినయ్ తక్షణమే స్పందించారు. పంచాయతీ అధికారులతో మాట్లాడి, వారిని ఒప్పించి, సమన్వయం చేసుకుంటూ స్వయంగా రంగంలోకి దిగారు. జెసిబి సహాయంతో స్వయంగా దగ్గరుండి మరీ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి స్మశానానికి కొత్త కళను తీసుకొచ్చారు.

**సొంత సామాజిక వర్గం కోసం అలుపెరగని కృషి:** దళిత యువకుడైన వినయ్, తన సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తనవిగా భావించి చేసిన ఈ కృషిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. పదవి ముఖ్యం కాదు.. పని ముఖ్యం అని నిరూపించిన ఈ యువ నాయకుడి పనితీరు చూసి దళిత సంఘాలు మరియు వివిధ రాజకీయ పార్టీల నేతలు విస్మయానికి గురవుతున్నారు.

**జనసేనలో పెరుగుతున్న క్రేజ్.. ఉన్నత పదవుల దిశగా అడుగులు:** ఈ ఒక్క ఘటనతో దొడ్ల వినయ్ పేరు మండల వ్యాప్తంగా మారుమోగిపోతోంది. సామాన్యుల కష్టాల్లో తోడుండే ఇలాంటి నాయకులే ప్రస్తుత రాజకీయాలకు అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సేవా గుణమే ఆయనను భవిష్యత్తులో అత్యున్నత పదవుల్లో కూర్చోబెడుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న జనసేన యువ నేత వినయ్ కి అభినందనలు తెలుపుతున్నారు...

# వేమూరి వెంకట ప్రసాద్ సేవలు ప్రశంసనీయం...

- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారంలో కీలకపాత్ర...
- మీడియా సమన్వయంలో చురుకైన పాత్ర...
- డిఐపిఆర్‌వో కె.వి.రమణరావు.





**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సమాచార, పౌర సంబంధాల శాఖలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ సేవలంది ంచిన ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించడంతో పాటు మీడియా ప్రతిని ధులతో సమన్వయం చేసుకోవడంలో చురుకైన పాత్ర వహించి ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు మీడియా ప్రతినిధుల ప్రసంశలను అందుకున్న వేమరి వెంకట ప్రసాద్ సమాచార శాఖకు అందించిన సేవలు ఆదర్శప్రయంగా నిలుస్తాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.వి. రమణరావు అన్నారు. ఎవిసూపర్ వైజర్‌గా పనిచేస్తూ గురువారం పదవీ విరమణ చేసిన వి.వి.ప్రసాద్ దంపతులను ప్రభుత్వ అతిథిగృహ ఆవరణలో గల డీఐపీఆరవో కార్యాలయంలో అభినందన సభ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి కె.వి. రమణరావు మాట్లాడుతూ 1995 సంవత్సరం సమాచార పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో సినీ అపరేటర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన వి.వి. ప్రసాద్ 1997 బదిలీపై విజయవాడ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో సమాచార శాఖ కీలకపాత్ర వహిస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అత్యంత కీలకమైన సమాచార శాఖలో విధులు నిర్వర్తించడం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. 30 ఏళ్లకు పైగా విజయవాడలోని కార్యాలయాల్లో సమర్థవంతమైన అలుపెరగని సేవలందిస్తూ ప్రజా ప్రతినిధులు అధికారులు మీడియా ప్రతినిధుల మన్ననలను పొందరన్నారు. వి.వి.ప్రసాద్ ప్రతిభ నేటితరం ఉద్యోగులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వి.వి.ప్రసాద్ సేవలను గుర్తిస్తూ కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లాలో పనిచేసిన కలెక్టర్ల నుండి ప్రసంశ పత్రాలను అభినందనలను అందుకున్నా రన్నారు. విఐపిలు, వి.వి.ఐపిల పర్యటనలు, పుష్క రాలు, దసరా ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాల సందర్భలలో మీడియా ప్రతినిధులను సమన్వయ పరచుకోవడంలో తనదైన ముద్ర వేసుకున్నార న్నారు. పదవీ విరమణ ప్రతి ఒక్కరికి తప్పనప్ప టికి వివి ప్రసాద్ సమాచార శాఖ నుండి పదవీ విరమణ పొందడం తీరని లోటని ఆయన సేవల ను భవిష్యత్తులో సమాచార శాఖ వినియోగించుకు ంటుందని అన్నారు. ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ డి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అత్యంత కీలకమైన సమాచార శాఖలో నిజాయితీ కర్తవ్యనిష్టతో అమల్యమైన సేవలందించడంతో పాటు ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ నాయకుడిగా ఉద్యోగ సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో పనిచేశారన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా వివి ప్రసాద్ అందించిన సేవలు సంఘ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని ఆయన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి కిరణ్ కుమార్ ఎస్ సూర్యచంద్రరావు డిప్యూటీ డైరెక్టర్ రామాంజనేయులు, తదితరులు వివి ప్రసాద్ దంపతులను అభినందించారు. సమాచార శాఖ సంయుక్త సంచాలకురాలు టి. కస్తూరి, ఆరఐఇ సి.వి. కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ తిమ్మప్ప, ఎం బాస్కరనారాయణ, అసిస్టెంట్‌తీ డైరెక్టర్ ఎస్.వి. మోహన్‌రావు, ఏపిఎన్‌జిజివో జిల్లా కార్యదర్శి పి. రమేష్ నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సివి.ఆర్ ప్రసాద్, షేక్ నజీర్‌హుద్దీన్ జిల్లా నగర శాఖల కార్యవర్గ సభ్యులు సమాచార శాఖ జోన్-2, కార్యాలయం సహాయ సంచాలకుల కార్యాలయం డిఐపిఆర్‌వో కార్యాలయం సిబ్బంది ప్రభుత్వ అతిథి గృహం ఆవరణంలోని వివిధ శాఖలకు చెందిన కార్యాలయల అధికారుల సిబ్బంది వి.వి. ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు.

## అమ్మ సన్నిధిలో కళ్యాణాలు ఫుల్...... సౌకర్యాలు నిల్....



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో కళ్యాణం చేసుకోవాలని మొక్కుబడితో అమ్మవారి సన్నిధిలో నూతన దంపతులు కళ్యాణం చేసుకుంటారు, వీరి వద్ద నుంచి 2000 రూపాయల ధనం సేకరించి రసీదు ఇస్తారు, కానీ అమ్మ సన్నిధిలో కళ్యాణం చేసుకునే దంపతులకు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయని ఆలయ అధికారులు...నూతన దంపతులు వస్త్రాలు మార్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్న వైనం.. మగవారు ఎలాగో అలా మార్చుకుంటున్నప్పటికీ. స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆలయ అధికారులకు కనిపించట్లేదా అని కొంతమంది భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా ఆలయ అధికారులు దీనిపై దృష్టి సాధించి అమ్మవారి సన్నిధిలో కళ్యాణం చేసుకునే నూతన వధూవరులకు వస్త్రాలు మార్చుకోవడానికి ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతు న్నారు.

# చల్లబడిన విస్సన్నపేట



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురియటంతో వాతావరణం చల్లబడింది. గత కొద్ది కాలంగా ఉక్కపోతలతో ఇబ్బందులు పడిన ప్రజానీకం ఆహ్లాదకరమైన వాతావరణంగా మారటంతో పిల్లలు పెద్దలు కేరింతలు కొట్టారు.

## పదిలో గొప్ప ఫలితాలను సాధించిన విద్యావికాస్ విద్యార్థులు



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గురువారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో విద్యావికాస్ హైస్కూల్ విద్యార్థిని దాసరి హారిక 582/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. 577/600 మార్కులతో శ్రవణం లక్ష్మి సంజన శ్రీ ద్వితీయ స్థానంలో 576/600 మార్కులతో కొండపర్ల ప్రభాస్ తృతీయ స్థానం సాధించారు. హాజరైన అందరూ ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 ఆ పైన మార్కులు ప్రతి ముగ్గురులో ఒకరికి 550 ఆ పైన మార్కులు సాధించారని విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలియజేసారు. ఫౌండర్ డైరెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు మార్గదర్శకం, దిశ మరియు క్రమశిక్షణ వలనే ఇంతటి గొప్ప విజయం సాధించామన్నారు. గొప్ప ఫలితాలను సాధించిన చిన్నారులకు, అంకిత భావంతో వారిని తీర్చి దిద్దిన ఉపాధ్యాయులకు, సహకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, హైస్కూల్ హెడమాస్టర్ కాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు లు అభినందనలు తెలియజేసారు.

## టెన్త్ ఫలితాల్లో వల్లూరు స్కూల్ ఫస్ట్ గా నిలిచిన మట్టా ధనలక్ష్మి



**ఆచంట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం మట్టపర్తి వారి పాలెం, వల్లూరు జెడ్ పి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థిని మట్టా ధనలక్ష్మి 574/600 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచింది.తండ్రి బాలకృష్ణ ఆటో డ్రైవర్, తల్లి సత్యలక్ష్మి గృహిణి అని హెచ్‌ఎం ఆకన రామకృష్ణ తెలిపారు.హెచ్ యం రామ కృష్ణ, ఉపాధ్యాయులు సి డి కే శర్మ, జీ.వి.ఆర్ సుబ్బారావు, నాగరాజు, ప్రియ తదితరులు ధనలక్ష్మిని శాలువతో సత్కరించి అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188